SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODDHARAKA K. NAGESWARA RAO పంపుటం 54. సంచిక 247

విజయవాడ, ఆదివారం 10-12-1967 THE ANDHRA PATRIKA MORNING * 10 పుటలు : 15 పైసలు

ఉసలు బంగారు రకు కవరింగు చేయబడిన శ్రీ స్వదేశి ఆభరణములు. అందమైనవి. గ్యారంటీగలవి.
స్వదేశి గోల్డు కవరింగ్ వర్క్సు
చిలకలపూడి. PO. మచిలీపట్నం-2. (A.P.)

కవిరాజ్ యన్.యన్.సేన్ & కంపెనీ.
కలకత్తాలో తయారు చేయబడిన పుష్కలమైన
కేశరంజన్ తలనూనె
మెదడుకు, నెత్తుకలకు బాగా పని చేయును
కవిరాజ్ యన్.యన్.సేన్ & కంపెనీ. కలకత్తా.
ఆక్మి ట్రేడ్ ఏజన్సీస్

కేంద్రప్రభుత్వం ఉత్తర్వు: షేక్ అబ్దుల్లా తిరస్కృతి

తనకు పూర్తి స్వేచ్ఛ యివ్వడమే మంచిదని వాదన: ఢిల్లీ డిప్యూటీకమిషనర్‌కు లేఖ

న్యూఢిల్లీ, డిసెంబరు 9.

ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలో మాంసం తాను స్వేచ్ఛగా తిరగడానికి అనుమతిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును ఆమోదించరాదని షేక్ అబ్దుల్లా నిర్ణయించుకున్నట్లు తెలియవచ్చింది.

షేకు అబ్దుల్లా ఢిల్లీ డిప్యూటీ కమిషనర్‌కు నేడు ఒక లేఖను వ్రాస్తూ, అచ్చిలంతాలను పరిశీలించిన మీదట, తనపై కొన్ని ఆంక్షలను తొలగిస్తూ వచ్చిన ప్రస్తుతపు ఉత్తర్వుకు ముందు తాను ఏ పరిస్థితిలో వున్నానో ఆ పరిస్థితిలోనే వుండడానికి తాను యిష్టపడగలనని పేర్కొన్నారు.

ఎలాంటి నేరమూ లేకుండా దాదాపు 14 సంవత్సరాలపాటు తనను నిరంతరంగా నిర్బంధంలో వుంచడం ద్వారా తనకు తీరని అన్యాయం చేశారని, ఈ అన్యాయాన్ని నివారించడానికి అసంపూర్తి చర్యలను తీసుకొడం కంటే 1965 మే నుంచి తనపై విధించిన అన్ని ఆంక్షలను తొలగించడం మంచిది అని ఆయన వ్రాశారు.

షేక్ బుల్లాతో మసాని సమావేశం

షేకు అబ్దుల్లాపై ఆంక్షలను సడలించిన దరిమిలా నేడు అనేక మంది ఆయనను కలుసుకొన్నారు. షేఖులో సమావేశమైన వారిలో స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసానీ కూడా వున్నారు.

—:o:—

కనువు ప్రాంతాలలో చౌకడిపోలు

రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 9—విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోని కరవు పీడిత ప్రాంతాలను, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని మెట్ట ప్రాంతాలను దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రదేశ స్వతంత్ర పార్టీ కార్యవర్గం నేటి రాత్రి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పై ప్రాంతాలలో చౌక డిపోలను ఏర్పాటు చేయాలని, పశుగ్రాసాన్ని సప్లయి చేయాలని కూడా కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది. కార్యవర్గ సమావేశానికి శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షత వహించారు.



మనలోమాట

హైదరాబాద్, డిసెంబరు 9: ఉండీ గింజల ధరల పెరుగుదల, బస్సుఛార్జీలు, నీటి సరఫరాలు పెరుగుదలకు విరసనగా ప్రతిపక్షాలు కలసి చేస్తున్న ఆందోళన నిన్న రోజంతా జరిగింది.

విశ్వవిద్యాలయాల స్వతంత్రప్రతిపత్తి రక్షణకు వెంటనే లోపాల సవరణ

ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టపదాన ఉత్సవం: ఉపరాష్ట్రపతి హితవు

(స్వకీయ విలేఖరి) తిరుపతి, డిసెంబరు 9

బయటి రాజకీయాలతోను, లోపలి ముఠా తత్వాలతోను విశ్వ విద్యాలయాలను కలుషితం చేయరాదనీ, విశ్వ విద్యాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలనీ, ఈ ప్రతిపత్తిని పరిరక్షించడానికి మార్గం విశ్వ విద్యాలయాలలోని లోపాలను వెంటనే నిర్మూలించడమేననీ ఉపరాష్ట్రపతి డాక్టర్ వి. వి. గిరి నేటి సాయంకాలం ఇక్కడ ఆంధ్ర విశ్వ విద్యాలయ స్నాతకోపన్యాసంయిస్తూ చెప్పారు.

విశ్వవిద్యార్థులలో స్థాయిని పెంచడానికి విశ్వ విద్యాలయ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు బాధ్యత వహించాలనీ, వీరంతా సహకారంతో వ్యవహరించినప్పుడే ఈ లక్ష్యాన్ని సాధించగలమని ఆయన అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ 41వ స్నాతకోత్సవం నేడు జరిగింది. ఈ ఉత్సవానికి ఛాన్సలర్ శ్రీ పట్టంతాను పిళ్లై, ప్రో—ఛాన్సలర్ శ్రీ పి. వి. జి. రాజు హాజరయ్యారు.

ఈ సభలో 5600 మంది విద్యార్థులకు పైగా డిగ్రీలు, డిప్లొమాలు ఇచ్చారు.

ఉపరాష్ట్రపతి శ్రీ గిరికి సాహిత్యకోవిద (డాక్టర్ ఆఫ్ లెటర్స్) బిరుదు ఇచ్చారు.

ప్రొఫెసర్ పి. ఎల్. రావుకు స్టాటిస్టిక్సులోను, ప్రొఫెసర్ వి. రామలింగస్వామికి పాథాలజీలోను, డాక్టరేట్ బిరుదులు ఇచ్చారు. వీరిరువురూ విశ్వవిద్యాలయ పాతవిద్యార్థులే. శ్రీ రావు ప్రస్తుతం కలకత్తాలోని పరిశోధన, శిక్షణాసంస్థ డైరెక్టర్‌గా ఉన్నారు. ఈయనకు 1963 లో భట్నగర్ బహుమతి లభించింది. శ్రీ రామలింగస్వామి యిప్పుడు ఢిల్లీలోని వైద్య శాస్త్రాలకు సంబంధించిన అఖిల భారత సంస్థలో పనిచేస్తున్నారు. ఈయనకు యింటి వలనే భట్నగర్ బహుమతి వచ్చింది.

"ఎంతో కష్టపడి, త్యాగాలు చేసి సంపాదించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించవలసిన బాధ్యత యువతరం వారిపై ఉంది. ఇందుకు వీరు సంఘ వ్యతిరేక శక్తులను, విచ్ఛిన్నకర ధోరణులను అణచివేసి, భారత ప్రజాస్వామ్య పునాదిని పటిష్ఠం

మిగతా 6 వ పేజీలో

నేపాల్ వాణిజ్య విధానం సడలింపు

ఖట్మండూ, డిసెంబర్ 9—నేపాల్ ప్రభుత్వం, భారత విషయంలో తన వాణిజ్య విధానాన్ని సడలిస్తుందని నేపాల్ ఆర్థికమంత్రి శ్రీ సూర్యనాథ్ దాపా నేడు ప్రకటించారు.

నేపాల్ తన కరెన్సీ మారకం విలువను తగ్గించిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకొన్నది.

శ్రీ ధాపా పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, దిగుమతి సుంకాల తగ్గింపు, భారత్ నుంచి దిగుమతి చేసుకునే పెక్కు సరకులపై సర్ ఛార్జీల రద్దువంటివి జరుగుతాయని అన్నారు.

భారత్‌నుంచి ఎక్కువగా దిగుమతి అయ్యే వస్త్రాలపై సర్ ఛార్జీలను రద్దు చేస్తారు. అయితే 1966 లో భారత్ చెల్లించిన రూపాయి విలువ తగ్గించడానికి ముందు అవులలో వున్న పులికసుంకాలు మాత్రం అలాగే వుంటాయి.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు

తక్కువ వయస్సువారు కూడా రుసుంకట్టవలెనని

గడువు డిసెంబర్ 20వరకు పొడిగింపు: విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తరువు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 9:

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు కూర్చునే విద్యార్థుల వయస్సు ఉండవలసినంత లేకపోయినా తక్కువ వయస్సువారుకూడా పరీక్ష రుసుము కట్టడానికి మినహాయింపు ఇస్తూ, ఈ డబ్బు కట్టడానికి ఉండే వ్యవధిని డిశంబరు 11 నుండి డిశంబరు 20 దాకా పెంచుతూ జరిమానాతో 30 దాకా కట్టేందుకు అవకాశాన్నిస్తూ బిల్లా విద్యాశాఖాధికారులకు విద్యాశాఖ డైరెక్టర్ తంతివూర్వక ఉత్తర్వులు ఇచ్చారు.

ఏటా కూడా ఈ తక్కువ వయస్సు వారికి ఈ సౌకర్యం కలుగచేస్తునే ఉన్నారు. ఈ ఏడాది ఇంతవరకు ప్రభుత్వ ఉత్తర్వులు వెళ్లనందున విద్యాలయాధికారులు తక్కువ వయస్సు వారి నుంచి రుసుము స్వీకరించడానికి అభ్యంతరం చెబుతూ వచ్చారు. దానిపై ప్రభుత్వానికి విద్యాదులు లేగా ప్రభుత్వం తంతిద్వారా అట్టి వారినుంచి స్వీకరించవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చారు. డిశంబరు 11 వరకు రుసుము చెల్లించడానికి అభ్యంతరలేదు, డిశంబరు 20 దాకా జరిమానాతో కట్టవచ్చును. కాని ఇప్పుడు ప్రభుత్వం కలుగచేసిన సౌకర్యంద్వారా మామూలు రుసుము డిశంబరు 20 దాకాను, జరిమానాతో డిశంబరు 30 దాకాను కట్టవచ్చునని ఈ గడువును పెంచుతూ ఉత్తర్వు చేశారు.

అరబ్ విదేశాంగ మంత్రుల సభ

కయ్రో, డిసెంబర్ 9—అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశం నే డిక్కడ ప్రారంభమైనది.

అరబ్ అధినాయక సమావేశం ఏర్పాటు గురించి చర్చించడానికి జరుగుతున్న ఈ సమావేశంలో సిరియా కూడా పాల్గొంటున్నది.

చూడండి!
మా పెళ్లాలు ఏ ఇంట్లో అడుగుపెడితే ఆ ఇల్లు సుఖసంతోషాలతో తులతూగుతుంది బాబూ! మా మాట వినండి!
SAP
సుబాషిణి ఆర్ట్ పిక్చర్స్
ఆడపడుచు
బ్యానర్ దయతలచు.
కె. హేమాంబరధరరావు
పూర్ణా

కౌతుకరికాన్పులు సృష్టిస్తున్న బిత్తరి!
అన్నపూర్ణా వారి
బాలరంగడు
తెలుగు సినిమా రంగంలో కనివిని ఎరుగని కలెక్షన్లతో క్రొక్కరిసిన పుష్పకులతో విజయధ్వంకా మ్రోగిస్తున్న బిత్తరి!
సంభ్రమాలను చూస్తున్న బిత్తరి!
నిర్మాత డీ మధుసూదనరావు. దర్శకుడు అనుత్తమ సుబ్బారావు

అధికార భాషా బిల్లు సవరణలు

డి. ఎం. కె. అంగీకరించదని అన్నాదురై స్పష్టీకరణ

మద్రాసు, డిశంబరు 9: అధికారభాషా (సవరణ) బిల్లులో అంశాల ప్రాముఖ్యమును తగ్గించే ఎట్టి సవరణనయినా డి. ఎం. కె అంగీకరించ బోదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

బిల్లును ప్రతిపాదించబడిన సవరణలను గురించి నేడు ముఖ్యమంత్రి, పార్లమెంటులో డి. ఎమ్. కె. సభ్యుడు శ్రీ ఎరాసెళియ పేత సంభాషించారు.

ఇదివరకు స్పష్టం చేసినట్లుగా రాజ్యాంగం సవరించబడితేనే మాకు పూర్తిగా సంతృప్తి కల్గుతుంది అని శ్రీ అన్నాదురై పేర్కొన్నారు.

ప్రధాని మంత్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, డిసెంబర్ 9—ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి బొంబాయిలో భారతీయ వాణిజ్య మండలి వజ్రోత్సవాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం నే డిక్కడకు తిరిగి వచ్చారు.

కాల్గేట్‌తో చెడ్డ శ్వాసను నిరోధించండి రోజంతా దంతక్షయం జరుగకుండా కాపాడుకొనండి!

ఎందుచేతనంటే: ఒక్కసారి తోముకుంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసనను మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మక్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి చెడ్డ శ్వాసను వెంటనే నిరోధించిందని మరియు లోపం అయినా వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్ళు తోముకొనుట వల్ల ఎక్కువ మందికి దంతక్షయమును బాగా అరికట్టిందని, పూర్వము దంతశాస్త్ర పరిశోధనల వల్ల నిరూపించబడినదే! ఒక్క కాల్గేట్ మాత్రమే దీనికి రుజువును కలిగివున్నది.

పిల్లలు కాల్గేట్‌తో సక్రమంగా పళ్ళు తోముకునే అలవాటును తేలికగా అవలంబిస్తారు. ఎందు చేతనంటే ఎక్కువ సేపు నిలచే దాని ఫ్లేవరింగ్ లాటి సువాసనంటే వారికి చాలా ఇష్టం.

మీకు పౌడర్ కావాలంటే, ఈ లాభములన్నింటినీ కాల్గేట్ టూత్ పౌడర్ ద్వారా పొందగలరు.. ఒక దళ్ళ వెల తరబడి వస్తుంది...

శుభ్రతకొరకు, తాజా శ్వాసకొరకు మరియు పండ్లు తెల్లగా వుండుట కొరకు కాల్గేట్‌తో పండ్లను సక్రమంగా తోముకొనండి.

...ప్రపంచములోని ఏ ఒక్క ఇతర డెంటల్ క్రీమ్‌లకన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

COLGATE DENTAL CREAM
COLGATE TOOTH POWDER
Sc. 0.38 TEL.

వేలం నోటీసు
A. P. Q. 2588 హిందూస్థాన్ బెడ్‌ఫోర్డు
(Hindustan Bed ford)
(1965. Model లారీ మంచి కండిషన్‌లో ఉన్నది)
(1) శ్రీ C. నరసింహులు తండ్రి జయరాము వ్యాపారం వాలంత్రి, కర్నూలుజిల్లా, (Hirer)
(2) శ్రీ M. నరసింహులు తండ్రి ఓబయ్య కన్యకాపరమేశ్వరి ఆయిల్ మిల్స్ వాలంత్రి, కర్నూలుజిల్లా. Guarantor.
Hire Purchase పరతుల మేరకు పై బాకీదార్లు కంతులు కట్టనందుకు ఆనంతపురం శ్రీ వెంకటేశ్వర ఫైనాన్సు కార్పొరేషన్ ఆవరణలో 14-12-67 గురువారం 11 గంటలకు (పగలు) బహిరంగంగా పై కనపరచిన లారీని వేలం వేయబడును. ఈ వేలంలో పాలుకొనువారు రూ 1000 (ఒక వెయ్యి రూపాయలు) ప్రవేశ రుసుం కట్టి వేలంలో పాలుకొనవలయును. కనపటి సవాదారు వేలములో పాడిన వారు వేలం భాయము జవవెంటనే ¼ భాగము వేలం భాయము మొత్తము కార్పొరేషన్‌వారికి చెల్లించవలయును. మిగిలిన మొత్తము 8 రోజులలో కట్టవలయును. పూర్తి మొత్తము కట్టనమీదట లారీ వారి స్వాధీనము చేయబడును. లారీ నాండ్ల పేరట Owner Ship రిజిష్టరు అగుటకు Permit మరియు Insurance అగు ఖర్చులు ఆకరు సవాదారే భరించవలయును.
లారీ చూడ కోరువారు 11 AM to 5 PM. ఆఫీసు పనివేళలలో చూడవచ్చును.
వ్యాయమైన ధర రానిపక్షమునను లేక మరి యే యితర ఏ విధయములచేత నైనను కారణము తెల్పకయే వేలమును వాయిదా వేయుటకును గాని, నిల్పదలచేయుటకుగాని, రద్దుచేయుటకుగాని మానేజ్ మెంటు బోర్డువారికి సర్వహక్కులు గలవు.
Anantapur 1—12—67 } Board of Management Sri Venkateswara Finance Corporation Anantapur.

ఏనుగు బ్రాండ్
రీబిల్ట్ టైర్లు
మన్నికకు
సరసమైనవి
TYRE TREADS
కాలికట్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ
హెడ్ ఆఫీసు: కాలికట్
విజయవాడ ఆఫీసు: పి. బి. నెం. 331, బందరు రోడ్, విజయవాడ 2
బ్రాంచీలు: నాగపట్నం, మద్రాసు, సత్యమంగళం.
కమర్షియల్ అసోసియేట్స్: [illegible] టైర్ సర్వీస్ ఇండియా—కలకత్తా.
రీట్రెడింగ్ కంపెనీ—[illegible] టైర్ సర్వీస్ ఇండియా—కలకత్తా.
CT/63-24

శ్రీ బాలాంజనేయ ప్రశ్న
12వెలక జాతకము రు. 2/- ప్రశ్నలు3 రు. 2/-పూర్తి పేరు, జాతి (వానిపై) తెలిపవలెను. హనుమాన్ జ్యోతిషాలయము 10వ్రైమ, ఆరండల్ పేట, గుంటూరు—2'

వైద్యము
పత్తి యుండా డా. నూటల్‌కర్, "ఆంటి స్పాస్మోడిక్" వాడి చక్కగా మార్చాడండి. లోలులాభాన్దారు. Ramakant Bros, 480 Shanwarpeth, Poona-2 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలయును.

IMPCOPS
IMPCOPS
సుప్రసిద్ధ
ఆయుర్వేద, సిద్ధ, యునాని
ఔషధ నిలయం
ఇండియన్ మెడికల్ ప్రొప్రైటరీస్ కో-ఆపరేటివ్ ఫార్మసీ & స్టోర్సు లిమిటెడ్
అమీనూర్, పటాలా-20
దొరకుతాయి.
క్రమము మందుల వ్యాపారులవద్ద దొరకును.

ఆంధ్రప్రదేశ్
పబ్లిక్ సర్వీస్ కమిషన్
స్పెషల్ క్వాలిఫైయింగ్ టెస్టు
(S.S.L.C. స్థాయిలో)
అనుబంధ ప్రకటన

కమిషన్‌వారిచే 21—8—67 మరియు 23—8—67 తేదీలలో ప్రకటించిన (2) నెంబరు ప్రకటన దరఖాస్తులకు ఈ క్రింది అనుబంధ ప్రకటన జారీ చేయబడినది.

1. ఈ క్రింది పోస్టుగములలో తాత్కాలికముగ లేక అత్యవసర పరిస్థితులలో నియమించబడి, లేదా 1—7—67నాటికి రాష్ట్ర ప్రభుత్వముక్రింద 2 సంవత్సరములకు తక్కువకాని మొత్తము సర్వీసు విరామము లేకుండ (లేక విరామముతో) చేసియున్నవారు మంచి (గ్రూపు IV సర్వీసులలోకి చేర్చుకొనుటకు గాను హెచ్. ఎస్.సి. లేక ఎస్.ఎస్.ఎల్.సి. స్థాయిలో నిర్బంధింపబడే స్పెషల్ క్వాలిఫైయింగ్ టెస్టుకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(i) ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీస్ ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ సబార్డినేటు సర్వీసులలో గుమస్తా వుద్యోగములు. (సెక్యూరిటీ డిపాజిటు చేయవలసిన గుమస్తా ఉద్యోగములు నహా)

(ii) ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసులలో టైపిస్టులు, స్టెనోటైపిస్టు ఉద్యోగములు.

గమనిక: (ఎ) హెచ్.ఎల్.డి.పార్ట్‌మెంటు మరియు సెక్రటేరియట్ డిపార్ట్‌మెంటు గుమస్తాస్ సెక్రటేరియట్ సహా, రెజిస్ట్రేషన్ సెక్రటేరియట్‌లలో ఎమర్జెన్సీలోయర్‌డివిజన్ గుమస్తాలుగా పని చేస్తున్నవారు (గ్రూపు IV సర్వీసులకు అర్హతవున్నను లేకున్నను, ఈ టెస్టుకు దరఖాస్తు చేసినయెడల, విజయవంతముగ ఎన్నికైనచో (గ్రూపు IV సర్వీసులకు మాత్రమే తీసుకొనుటకు పరిగణనకు తీసుకొనెదరు. అయితే వారు ఈ క్రింది షరతులు సంతృప్తి పర్చవలసియుండును.

గమనిక: (బి) కమిషన్‌వారిచే తేది 21—8—67మరియు23—8—67 తేదీ పత్రికలలో ప్రకటించిన నెం.(2) రు ప్రకటన నమోదరించి దరఖాస్తు చేసియున్నవారు మరొకసారి దరఖాస్తుచేయనక్కరలేదు.

2. అర్హతలు: అభ్యర్థులు హెచ్.ఎస్.సి. లేక ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష ఒకే పర్యాయములో ఉత్తీర్ణులై యుండవలెను. లేదా హెచ్ ఎస్.సి. దఫాలుగాను, ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తి చేసి, (గ్రూపు IV సర్వీసు పరీక్షలకు నిర్వహించిన కనీస మార్కులు పొందియుండి లేదా పొందక యుండినను.

వయసు: గరిష్ట వయోపరిమితి—తెలంగాణా ప్రాంతము వారికి 30 సంవత్సరములు, ఆంధ్రప్రాంతము వారికి 25 సంవత్సరములు. ఇందులో 1—7—67నాటికివారుచేసినతాత్కాలిక సర్వీసు కాలము మినహాయించబడును.

గమనిక: (i) 1—7—66నాటికి 2సంవత్సరముల సర్వీసు చేసియున్నవారు 1—7—66 నాటికి వారి తాత్కాలిక సర్వీసు మొత్తము కాలము మినహాయించగా నిర్ణీత వయోపరిమితిలోనున్నవారును, 1—7—67(తాత్కాలిక సర్వీసు ముగింపు తేది) నాటికి హెచ్చు వయోపరిమితి కలిగియున్నవారును కూడ ఈ టెస్టుకు దరఖాస్తు చేయవచ్చును. వీరు ఎన్నికయుములో వారు ఎన్నికైన సందర్భమున వయోపరిమితి నిబంధన సడలించుటకుఆలోచింపబడును.

గమనిక ii) వయోపరిమితిలోపల్గల మాజీ సైనిక వ్యక్తులు లేదా తులు "కమిషన్‌వారిచే అభ్యర్థులకిచ్చు సలహాలు వగైరాలలోని 4, 10, 11 పేరాలలో చూడవచ్చును.

3. చెల్లించవలసిన రుసుము రు. 10/- యుద్ధములో పని చేసినవారు (ఇ. ఎ. ఎ. నిబంధి నహా) షెడ్యూలు కులములు, షెడ్యూలుతెగలు, ఆదివాసి జాతులవారి ఈ రుసుము చెల్లించుటనుండి మినహాయింపబడియున్నది.

4. సరైన పంపిన దరఖాస్తులు కమిషన్ వారికార్యాలయములోఅందుకొనుటకు ఖరారు తేది 1968 జనవరి 8. సాయంత్రము 5 గంటలు తమ పై అధికార్ల ద్వారా పంపిన దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 1968 జనవరి 22.

పూర్తి వివరములకు "అభ్యర్థులకు కమిషన్ వారి సూచనలకు" వ్రాయబడినది.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారములు వ్రాత పూర్వకమైన అభ్యర్థనద్వారా స్వయముగా లేక పోస్టుద్వారా హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ వారినుంచి పొందవచ్చును. అభ్యర్థన పోస్టు పోస్టుద్వారా ఫారములకొరకు వ్రాసినట్లయితే సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారికి చెల్లించుచు. 0—50 విలువగల (రసీదేసిన యింపీరియల్ పోస్టల్ ఆర్డరుద్వారా, స్వంత చిరునామాగల 20 పైసల స్టాంపులు అంటించిన 25 సెం. మీ × 10 సెం. మీ. కవరును పంపి పంపించవలెను. పై తెలిపిన విధముగ జరుపబడని అభ్యర్థనలు పరిశీలించబడవు.

(సం) జి. సత్యనారాయణ,
సెక్రటరీ,
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్.
తేది: 2—12—1967.

ప్రకటన
ది. 1—11—1967 నుండి ఈదిగువ నుటహించినవారని ఆంధ్రపత్రిక దినపత్రిక పవిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు గా గాన్ వెండరుగా నియమించబడినది.
N. R. కృష్ణమూర్తి,
ధూళిపూడి, గుంటూరు జిల్లా
మేనేజరు,
ఆంధ్రపత్రిక

విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, మదనపల్లి, కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు, మద్రాసులకు ప్రజల పిలుపునందుకుని రాక.
మొజబ్బులన్నింటికి కవిరాజ పండిట్
దుర్గాదత్త శర్మ
వైద్య నాడీపరీక్షను సంప్రదించండి
విజయవాడ: 10 డిసెంబరు (ఉ. 7.30 నుండి మ. 1.00, & సా. 4.00 నుండి రా. 7.00) నెల్కంహోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 3286.
గుంటూరు: 11 డిసెంబరు (ఉ. 7.30 నుండిసా. 6.00) ఉడిపి కృష్ణభవన్, స్టేషన్ రోడ్, ఫోన్: 181.
ఒంగోలు: 12 డిసెంబరు (ఉ. 7.30 నుండి సా. 6.00) హోటల్ అభిలాష్, జి.టి. రోడ్, ఫోన్: 171.
నెల్లూరు: 13 డిసెం (ఉ. 7.30 నుండి సా. 6) శ్రీకళ మలాలాడ్జి (కెనరాబ్యాంకింగ్‌కార్నర్ దేవన్ లిమిటెడ్ కెదురుగా) ఫోన్: 376.
తిరుపతి: 14 డిసెంబరు (ఉ. 7.30 నుండి సా. 6.00) బాలాజీ లాడ్జి, ఫోన్ 4.
మదనపల్లి: 15 డిసెంబరు (ఉ. 7.30 నుండి సా. 6.00), అశోకా హోటల్.
కడిరి: 16 డిసెంబరు (ఉ. 7.30 నుండి సా. 6.00) జయరామ్ విలాస్, పి.ఒ. రోడ్.
కర్నూలు: 17 డిసెంబరు (ఉ. 7.30 నుండి సా. 6. గం. ఆడ్లాండ్స్ హోటల్ ఫోన్: 220.
అనంతపూర్: 18 డిసెంబరు (ఉ. 7.30 నుండి సా 6. గం. రాయల్ కిట్టెరింగ్ రూమ్స్, ఫ్రీ బిల్డింగ్స్, బళ్లారి రోడ్.
నెల్లూరు: 19 డిసెంబరు (ఉ. 7.30 నుండి సా. 6.00 గం. పెంసీలాడ్జి, నెం. 5 K.V.S. చెట్టి వీధి, ఫోన్: 172.
మద్రాసు: 20 & 1 డిసెంబరు (ఉ. 7.30 నుండి మ. 1.00 & సా. 4.00 నుండి రా. 7.00) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డు లిమిటెట్ రోడ్, మైలాపూరు, ఫోన్ 3111.
వీరు కళ్లజోడు కూడా ఆలస్యం చేయకుండా విమానంలో ప్రయాణం చేయుదురు. పైన కార్యక్రమం గుర్తించుకుని వారి గొప్ప వైద్య సలహా పొందండి.
గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * పరమాల దవుర్బల్యము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణాశయ వ్యాధులు * అతి మూత్రము * మాలా వ్యాధులు * విషరక్తములు * శ్వేతకుష్ఠు * సంజీవ్యాధులు ఇతర రకములైన అనేక వివరాలకు:
KALPA PHARMACY
Navaratna nowk Jullundur City
KP-NP 12-C

అమ్మబడును
గుంటూరు నాజాటా రోడ్‌లో ఇంటితో 1300 చదరపు గజములవిస్తీర్ణముగలయింటి స్థలము, జాగర్లమూడివద్ద సేకరూరు (గామములో ఒకే ప్లాటుగల 40 ఎకరముల మాగాణి భూమి అమ్మబడును.
వివరములకు: ఎ. పాలెంరాజు, కన్నావారితోట, గుంటూరు. ఫోన్ నెం. 1158.

సి. పి. డబ్ల్యు. డి. నాగపూర్
హైదరాబాదు సర్కిల్—1 యందుగల, పరకాల మరియు పెద్దపల్లి సబ్‌డివిజన్‌లలో సెంట్రల్ రిజర్వు పోలీసు వారిచే ఆక్రమించబడిన భవనములు ఎడిషన్స్ మరియు అల్ట్రా రేషన్స్ ఏరికై హైదరాబాదులో టెండర్లు ఆహ్వానించుటకు ఆఫరు చేయ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నాగపూర్ సెంట్రల్ డివిజన్ సి. పి. డబ్ల్యు. డి. కటోల్‌రోడ్డు, నాగపూర్ వారు 26—12—67వ తేదీ సాయంకాలం 3 గంటలవరకు పొందియున్నారు. టెండరు ఫారములు 23—12—67వ తేదీ సాయంకాలం 4 గంటలవరకు లభించును. మిగిలిన నిబంధనలు మామూలుగానే యుండును. నిబంధనలకై 18—10—67 లేక 25—10—67వ తేది ఇండియన్ (రేడ్ జర్నలును చూడగలరు.
davp 635 806)/67

ఆస్తిమార్పుదల
కలకత్తాలో విశాఖపట్నపు వి. ఐ. పి. రోడ్ మీదగల స్వంత భవనమును (అద్దెనికిమ్మన మొసాయిక్ లిఫ్ట్ యిప్పుడే కట్టబడినదానిని) తీసికొని భర్తీగా ఆంధ్ర మరియు మైసూరు లందు (చక్కని) స్థిరాస్తి—ముఖ్యంగా నది నీటిగట్టుమీద ఎల్డ్రిస్టిటీ వసతితో కావలెను. వివరములకు—Post Box 854 బొంబాయి—1కి వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టెండరు నోటీసు
తేది 15—12—1967న 8cm × 10cm 200 గేజిగల పాలిథీన్ సంచులు (అడుగున రెండురంధ్రాలు కొట్టబడినవి) సప్లయి చేయుటకై యీ క్రింది సంతతము దారునికి కొటేషనులు కోరబడుచున్నవి. కావలసిన సంచుల సంఖ్య సుమారు 2,10,000 ఇతర వివరములకు తెలుసుకొనుటకు వ్రాయవలెను.
పి. వి. రమణ,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
సాయిల్ కన్సర్వేషన్ డివిజ, విశాఖపట్నం—3

సి. పి. డబ్ల్యు. డి. నాగపూరు
సి. టి. ... హైదరాబాద్ అవరణములో వికలాంగుల పునరావాస వృత్తి విద్యాకేంద్రమునకు వర్క్‌షాపు, హాస్టల్ నిర్మాణము పనికి సంబంధించి హాస్టల్ కట్టుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాగపూరు సెంట్రల్ డివిజ, సి. పి. డబ్ల్యు. డి., నాగపూరు వారిచే హైదరాబాద్ నందు 26—12—67 తేదీలోగా టెండర్లు దాఖలు చేయగోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 1,37,001. టెండరు ఫారము ఖరీదు రు. 10/- ఇతర వివరములకు 6—12—67 తేదిగల ఇండియన్ (రేడ్ జర్నల్ చూడవలెను.
davp—635,804)67

స్పెషల్ ఫారెస్టు డివిజన్, చంద్రపూరు డిపోలో కలప
వేలము అమ్మకము నోటీసు
క్రింద తెలుపబడిన డిపోలో ప్రదర్శింపబడియున్న కలపను, అడవిలో డిపోలో, బహిరంగ వేలములో, 1968 జనవరి నెల 22, 23, 24 తేదీలలో ప్రతిదినము మధ్యాహ్నము 11 గంటలనుండి విక్రయింపబడునని యీ ప్రకటనద్వారా అందరి యెరుకకు నిమిత్తమై తెలియజేయబడుచున్నది.

క్ర. సం.	వివరములు	డిపో పేరు	సుమారు పరిమాణం
1.	టేకు—గుండ్రపు దుంగలు	అడవి డిపో	40,000 Cft. (నలభైవేలు)
2.	పలురకములైన గుండ్రపు దుంగలు	—do—	1,00,000 Cft. (పదిలక్షలు)
3.	టేకుగడలు	—do—	7,000 నెంబర్లు
4.	పంటచెరుకు బెల్లు	—do—	21,838 నెంబర్లు

రాబడిన యే నమూనాచారముల్లైనా, లేదా క్రింది సంతకముదారు ఆఫీసు సమయంలో, ఆఫీసు పనిదినములలో, ఆఫీసు గంటలలో తెలిసికొనవలెను.
స్పెషల్ ఫారెస్టు డివిజన్ చంద్రపూరు, తేది 27—11—67 } యు. బి. పాటిల్. డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు.

దురాక్రమణను భారత్ సహించదు

ఖడక్‌వాసాలో రాష్ట్రపతి ఉద్ఘాటన

పుణా, డిశంబరు 9: సాంస్కృతిక సాంఘిక విలువల పరిరక్షకులుగా సైన్యాలను పరిగణించడం సముచితమని తాము తలుస్తున్నట్లు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ నేడు పేర్కొన్నారు.

సైనికుని కార్యకలాపాలను బహువిధాల పేర్కొనడం జరిగిందని ఆయన చెప్పారు.

నిర్భీకంగా వ్యవహరించడానికి అవసరమైన ధైర్యసాహసాలలోను ప్రాణాలను సహితం లెక్కించకుండా ప్రవర్తించడానికి సైనికుని చిహ్నంగా భావించడం ప్రాచీన పద్ధతి.

సైనికునికి సంబంధించిన మరొక ఆదర్శం ఉంది. అది రాజకీయమైనది. తన దేశం ఉద్దేశించిన లక్ష్య సాధనకు గౌరవ ప్రతిష్ఠల సమపార్జనకు తన ప్రాణాలను సహితం లెక్కించకుండా కృషి చేస్తారు.

ఈ రెండు ఆదర్శాలు చరిత్రను సృష్టించాయి. కొత్త కమిషన్డ్ అధికారులలో లక్ష్యములు తప్పక ద్యోతకం కాగలవని తాము విశ్వసిస్తున్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఖడకువాస్లాలోని జాతీయ సైనిక సంస్థ యువకులయిన కమిషన్డ్ అధికారుల శిక్షణ పరిసమాప్తి ఉత్సవంలో ఆయన ప్రసంగించారు. ఎట్టి దురాక్రమణకైనా మనం వ్యతిరేకులమని, హోరిమితో మనం మనబాటలుండం, ఇతరులను మనవీయడం మన సాంప్రదాయమని ఆయన అన్నారు.

మన సరిహద్దుల పరిరక్షణకు మాత్రమే మన సాయుధ దళాలు ఉపయోగించడం జరుగుతున్నది. ఇతరుల సరిహద్దులను మన మెన్నడూ అక్రమంగా చూడలేదన్నారు. ఈ సిద్ధాంతంపైనే మన ప్రస్తుత శాంతి దురాక్రమణ వ్యతిరేకతలకు సంబంధించిన విధానం ఆధారపడిఉందన్నారు. ఈ సంస్థలో శిక్షణపొందు కున్న క్యాడెట్స్ యీ విలువలను గురించి మన సాంప్రదాయాను సారం వ్యవహరించవలసిరావడంలో ఎట్టి సందేహం లేదన్నారు. తమ ప్రజల జీవితాలను గౌరవ ప్రతిష్ఠలను పరిరక్షించడంలో ప్రాణాలు కూడా లెక్కచేయగలరన్నారు.

భారత సైనిక దళాల సర్వసైన్యాధిపతిగా మన సైనిక దళాల క్షేమం విషయంలోను, సామర్థ్యం విషయంలోనూ తాము అత్యంత ఆసక్తి కలిగి ఉన్నామని రాష్ట్రపతి అన్నారు. జాతీయ రక్షణ సంస్థ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచవలసిన అవసరం కలదన్నారు.

—:o:—

రాజాజీ 90 వ జన్మదినోత్సవం

వివిధ ప్రాంతాలలో సభలు: ప్రముఖుల ప్రశంసలు

మద్రాసు, డిసెంబరు 8: శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారి 90వ జన్మదినోత్సవ సందర్భంగా ఈ ఉదయం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై సహా అనేకమంది మిత్రులు, అభిమానులు వారింటికి వెళ్లి అభినందించారు.

రాష్ట్రమంతటా దేవాలయాలలో, చర్చిలలో, మసీదులలో ప్రార్థనలు జరిపారు.

రేపటినుండి వారంరోజులపాటు రాజాజీజన్మదినోత్సవాలను స్వతంత్రపార్టీ ఏర్పాటు చేసింది.

న్యూఢిల్లీలో

ఈ సాయంత్రం న్యూఢిల్లీలో జాతీయ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటైన బహిరంగసభలో పలువురు వక్తలు రాజాజీ ప్రతిభాసంపత్తికి జోహార్లర్పించారు.

రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్, మద్రాసు గవర్నర్ ఉజ్జల్‌సింగ్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ (శ్రీ బి. గోపాలరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మద్రాసులోని అమెరికా, పశ్చిమజర్మనీల కాన్సల్ జనరల్స్, మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రభృతి ప్రముఖులు అభినందన సందేశాలు పంపారు.

చేనేత వస్త్రాలపై ప్రత్యేక రిబేట్

ముఖ్యమంత్రికి అక్కల కోటయ్య విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 9—ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘాల సమ్మేళనం అమ్మకాలపైన ప్రత్యేక రిబేటు ఇవ్వవలసిన అవసరమున్నదని శాసనసభ్యుడు శ్రీ అక్కల కోటయ్య ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారిని వారి నివాస భవనంలో కలసి విజ్ఞప్తిచేశారు. కేంద్ర సంఘాల అమ్మకాలపైన మాత్రమే ప్రస్తుతం రిబేటు ఇవ్వాలని ఆలోచన ఉన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

రిబేటు పద్ధతి నిలుపుట వలన ప్రాథమిక చేనేత సహకార సంఘాల సమ్మేళనం వారు చాలా దెబ్బతిన్నదని ఆంధ్రరాష్ట్ర సంఘాలు కూడా రిబేటు తప్పక ఇవ్వవలయునని, లేకున్న పడుదల స్తంభించి కొన్ని సంఘాలు పనిచేయకుండా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడుతుందని శ్రీ కోటయ్య చెప్పారు. వారు ఇంకా ఇలా చెప్పారు.

సంక్రాంతి ఆంధ్రప్రదేశ్‌లో చాల ముఖ్యమైన పండుగ అని, ప్రజలు చేనేత వస్త్రాలు కొనుటకు ఉత్సాహపడే రోజులు గనుక ప్రత్యేక రిబేటువలన సహకార సంఘాలకు మాత్రమే గాక వినియోగదారులకు కూడా లాభదాయకంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి ప్రాథమిక సంఘాలకు కూడా రిబేటు యిచ్చే విషయం తప్పక ఆలోచిస్తానన్నారు.

—:o:—

రెండు జిల్లాల ఎకరాలలో పత్తి

ఎక్కువ భూమిలో పైరు వేసినట్టు అంచనా

హైదరాబాద్, డిసెంబర్ 9: 1967 జులై ఆఖరుకు 2,00,400ం ఎకరాలలో పత్తి పైరు వేశారు. గత సంవత్సరం ఇదే కాలంలో 1,95,100ం ఎకరాలలో పత్తి పైరు వేయడం జరిగింది. ఈ సంవత్సరం మూడు శాతం పెంపుదల గోచరిస్తున్నదని అంచనా.

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందువల్ల సకాలంలో వర్షాలు కురియడం వల్ల తూర్పు గోదావరి, కర్నూలు, అనంతపురం, నల్గొండ, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలో ఎక్కువ ప్రాంతంలో పైరువేసినట్లు తెలుస్తున్నది. పైరుల వూర్తిడి కారణంగా విశాఖపట్నం, నిజామాబాద్ జిల్లాలలో విస్తీర్ణం తగ్గింది.

విత్తనాలు వేసే కాలంలో వర్షాభావంవల్ల నెల్లూరు, గుంటూరు, కడపలలో తక్కువ విస్తీర్ణంలో పైరులు వేసినట్లు తెలుస్తున్నది. ఆలంపురంతాలూకాలో రాజోలిబండ మళ్లింపు పథకంకింద ఆయకట్టు సాగు లెత్తంటు కారణంగా మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తీర్ణం తగ్గిందనుకొంటున్నారు.

శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, చిత్తూరు, వరంగల్, ఖమ్మంజిల్లాలలో పత్తి పైరు చెప్పుకోతగినంతగా వేయలేదు.

సిక్కిం సరిహద్దులో చైనీస్ సేనలు

విస్తరింపబడినట్లు సూచనలేవీ లేవని

రాజ్యసభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8: ఇటీవలి మాసాలలో సిక్కిం సరిహద్దులో చైనా సైనికబలం చెప్పుకొనదగినంతగా పెరిగిన సూచనలేవీ లేవని రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో తెలిపారు.

అవసరమైన జాగ్రత్తచర్యలు తీసుకొనబడినవని, దురాక్రమణ ప్రతిఘటనకు మన కృతనిశ్చయంలో ఎలాంటి మార్పు లేదని, మన రక్షణ సన్నద్ధతలో ఎలాంటి ప్రమత్తత లేదని ఆయన హామీ ఇచ్చారు.

సిక్కిం సరిహద్దులో అదనపు చైనాదళాల "కేంద్రీకరణపై శ్రీ రాజనారాయణ (ఎస్.ఎస్.పి) మరి ఎనిమిదిమంది తెచ్చిన సావధాన తీర్మానానికి బదులు చెబుతూ, ఆయన పై విధంగా అన్నారు. ఇటీవల సభలో చెప్పిన విధంగా భారత ఉత్తరసరిహద్దులలో సిక్కిం సరిహద్దులలో చైనా సేనల కేంద్రీకరింపబడినవని, అటునుంచి ఏదో ఎలాంటి ప్రమాదాన్ని అయినా ఎదుర్కొనేందుకుతమకు గల సామర్థ్యాన్ని భారతీయదళాలు ఈపరికే బుజువుచేసినవని, పరిస్థితి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని ఆయన అన్నారు.

నాథులా సంఘటన తర్వాత చైనా సైనిక శక్తి పెద్దఎత్తున పెంపొందినట్టు ఎలాంటి సమాచారం రాలేదని శ్రీ రాజనారాయణను రక్షణమంత్రి తెలియజేశారు.

ఆకస్మికంగా చైనావారు జరిపే కాల్పులకు గురియయిన భారతీయ సైనికులకు తగిన భద్రత ఎందుకు కల్పించబడలేదని శ్రీ రాజనారాయణ ప్రశ్నించారు. శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, గతంలో "పెట్రోలింగ్ కార్యక్రమం మన సైనికులు నాథులా వెళ్లారని, అప్పుడు వారిపై ఆకస్మికంగా కాల్పులు జరిగిన మని అన్నారు. వారు ఎలాంటి దురాక్రమణ ప్రయోజనాలను అక్కడికి వెళ్లలేదని, "సూర్యోదయానికి లక్ష్యం ఏర్పాటు చేయడం సాధ్యంకాదని అన్నారు.

ఎల్లప్పుడు భారతీయ సైనికుల పురోగమనం చైనా మనకు అప్పచెప్పడమే జరుగుతుంది. కాని, వారి మృతదేహాలు మనం అప్పచెప్పే సంఘటనలేవీ జరగకపోవడానికి కారణం ఏమిటని శ్రీ రాజనారాయణ ప్రశ్నించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, ఒక్కసారి భారతీయ సైనికులు తమపై వచ్చిన దాడిని, పున్నచోటనుంచి ఎదుర్కొనడానికి బదులు అవతలివైపుకు వెళ్లేవారని, అప్పుడు వారి మృతదేహాలు అక్కడ పడిలేపెట్టబడిన వని, భారతీయ సైనికుల ధైర్యసాహసాలు మనం ప్రశంసించాలని అన్నారు.

యుద్ధాని చైనా సన్నద్ధత?

టోక్యో, డిసెంబర్ 8—చైనా శిక్షాలయం కాని, ఆయుధాలు కాలంలో కాని చైనా యుద్ధం చేయవలసిన అగత్యం ఏర్పడుతుందని, మూడవ ప్రపంచ యుద్ధం రావచ్చునని మాహోవర్గ రెడగార్డ్ పత్రిక ఒకటి హెచ్చరిక చేస్తోంది.

అక్టోబర్ 27 న తేదీన "రెడ్‌గార్డ్ కమ్యూనిస్టులు పత్రికలో ఈ విషయంపై హెచ్చరిక చేస్తోంది. దీనిలనుపటం టోక్యోలో లభ్యమయింది. అయితే చైనా ఎవరితో యుద్ధం చేస్తు దో పత్రిక చెప్పలేదు.

రష్యా, చైనా సరిహద్దులలో 12 టాంకు దళాలు 13 రకెట్ లాంచర్లను కేంద్రీకరించారని, మొత్తం చైనా ప్రజలంతా దీనిపట్ల ఉత్సాహపరిచారని ఆ పత్రిక ప్రాసింది.

చైనాపై రక్షణ మంత్రి లిన్‌పావ్ చెంగ్‌కు క్రిమాయ్, పెలుగు ఏరులలో 4 లక్షల మంది సైనికులను సిద్ధం చేశారని, కమ్యూనిస్టు చైనాపై దాడికి సన్నద్ధమవుతున్నారని కూడా పేర్కొన్నారన్నది.

జపాన్ ప్రత్యేక సైనిక దళం ఇటీవల సంవత్సరాలలోకనిపించిన, చైనా—భారత సరిహద్దులో భారతీయ దళాలు కూడా అధిక సంఖ్యలో కలవని ఈపత్రిక అన్నది.

సాధారణ భీమాపై సామాజిక అదుపు బిల్లు

వచ్చేవారం పార్లమెంటులో ప్రవేశపెట్టగలమని మొరార్జీ వెల్లడి

బొంబాయి, డిసెంబరు 9: సాధారణ భీమాపై సామాజికంగా అదుపు ఏర్పరచటానికి పార్లమెంటులో వచ్చేవారం ఒక బిల్లు ప్రవేశపెడుతున్నామని ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటన చేశారు. ఆ బిల్లు జాతీయీకరణకంటె ఎక్కువ ఎయో జనకరంగా వుండగలదని కూడా శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

ఇంటర్నేషనల్ పోరం, ప్రజలు—సమాధానం కార్యక్రమంతో పాల్గొన్న సందర్భంగా శ్రీ దేశాయ్ పై విధంగా చెప్పడం జరిగింది.

బ్యాంకులపై సామాజిక అదుపు జాతీయీకరణకంటె పొందినదని, బ్యాంకులు సమర్థవంతంగా పనిచేయ వనిక, వాటిపై గట్టి అదుపు వుంచటానికి మేనేజింగ్ డైరెక్టరు తో పాటు పూర్తికాలం పనిచేసే చెయిర్‌మన్ నియామకం అవశ్యకమని ఆయన పేర్కొన్నారు.

శ్రీ దేశాయ్ "పి" పారం మొదలుకొని స్థానిక నియంత్రణల దాకా అనేక విషయాలకు సంబంధించిన ప్రశ్నలకు జవాబిచ్చారు. ఈ కార్యక్రమం ఇంటర్నేషనల్ పోరం ఏర్పాటు చేసినా అంతర్జాతీయ సమస్యల పైన మాత్రం ఏ ప్రశ్న వేయబడలేదు.

విదేశీ మారక ద్రవ్యం వనరుల కొరత మూలంగా "పి" పారం రద్దు చేసే అవకాశం లేదని శ్రీ దేశాయ్ స్పష్టం చేశారు. విదేశీ యాత్ర జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరం అయినప్పుడే తాము అనుమతి పరచగలమనీ విదేశీ యాత్ర చేయించే దోరణి ప్రజలు తగ్గించుకోవాలనీ ఆయన అన్నారు.

ఫార్మసిస్టులతో సమానంగా జీతాలు

ముఖ్యమంత్రికి కాంపౌండర్ల సంఘం విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబర్ 9: ఆంధ్రప్రదేశ్ కాంపౌండర్ల యూనియన్ తరపున ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డికి, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు జరిగిన సమ్మెలో పాల్గొన్న సందర్భంగా శ్రీ దేశాయ్ పై విధంగా చెప్పడం జరిగింది.

ఆసుపత్రులలో పనిచేసే కాంపౌండర్లు ఫార్మసిస్టులు అనే పదం పలికించి వారిని ఫార్మసిస్టులు అనే పేరుతో వ్యవహరించాలని కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించబడింది. కాంపౌండర్లు ప్రాముఖ్యమును వారి స్థలజీతాలవ్యవస్థను గుర్తించిన భారతీయ ఫార్మసీ కౌన్సిలు వారు కాంపౌండర్లను ఫార్మసిస్టులని వ్యవహరించి వారికి పేరు మార్చుతో పాటు, ఫార్మసిస్టుల ప్రయోజనాన్నిటినీ చేకూర్చాలని సిఫార్సు చేశారనీ, ఉభయులూ ఒకేరకం విధులను నిర్వర్తిస్తున్నారనీ కేంద్ర ప్రభుత్వం కూడా ఫార్మసిస్టులతో పాటు కాంపౌండర్లకు సమాన జీతాలస్కేళ్లను యివ్వాలని సిఫారసు చేసిందని ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

రు. 140—250 స్కేలును కాంపౌండరులకు ప్రభుత్వఆదేశాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణాలో పాఠశాలలు

చాలచోట్ల విద్యార్థులు

కోరమాండల్ ప్రారంభోత్సవ సందర్భమున

శుభాశీస్సులు

రైతు అభివృద్ధి ఫ్యాక్టరీ అభివృద్ధిపైనే ఆధారపడి వుందిగనుక కోరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీ దినదినాభివృద్ధి చెందాలని నేనూ దేవుళ్ళకు తొలి రైతాంగంతో బాటు నేను మొక్కుకుంటున్నాను.

ఆంధ్ర రైతాంగమునకు గల పెద్ద లోటును కోరమాండల్ యజమానులు భర్తీచేసిన మాట మొదలు వారికే దక్కింది.

ఆంధ్ర రైతాంగమునకు ఫ్యాక్టరీ పనిచేయు రోజు నుంచి నూతన శకం ఆరంభమైనట్లు భావిస్తున్నారు.

నెల్లూరు, గోదావరి, కృష్ణా డెల్టాలలోని భూములను పరీక్షించి రైతులకు నిర్దుష్టమైన, శాస్త్రీయమైన ఎరువులు సప్లయి చేస్తారని ఆశతో వున్నారు.

కోరమాండల్ కంపెనీవారు ఆంధ్ర రైతాంగమును కూడా భాగస్వాములుగా చేయబోతున్న నిదర్శనంగా రైతుచే ప్రారంభింపచేయడమని తలస్తున్నాము.

ఇట్లు ఫ్యాక్టరీ శ్రేయోభిలాషి,
టి. కె. తిలక్,
కర్షకుడు & పత్రికారుడు, ఆరగవరం
గోదావరి జిల్లా (ఆం.ప్ర.)

దేశవ్యాప్తంగా పజా ఉద్యమం

వామపక్షాలతో కలిసి నిర్వహణకు విప్లవ కమ్యూనిస్టుపార్టీ సన్నాహం

న్యూఢిల్లీ, డిసెంబరు 8 : కేంద్రంలో కాంగ్రెస్ పాలనను వ్యతిరేకించి భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, కార్మికవర్గాల జీవిత ప్రమాణాన్ని పెంచటానికి సమగ్రమైతంగా దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని నడిపించ గలిగి అలివాద ప్రజాస్వామ్యవర్గాలు సమైక్యం కావాలని భారత మితవాద కమ్యూనిస్టుపార్టీ నేడు విజ్ఞప్తి చేసింది.

ఇప్పుడు సమావేశం జరుపుతున్న పార్టీ జాతీయమండలి ఆమోదించిన 3500 పదాలు గల తీర్మానంలో యీ విజ్ఞప్తిని చేశారు

దేశవ్యాప్తంగా యిట్టి ప్రజా ఉద్యమం జరపవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నదికాబట్టి మితవాద కమ్యూనిస్టుపార్టీ త్వరలో యితర వామపక్షాలతో నూ, ప్రజాస్వామికవర్గాలతోనూ చర్చలు ప్రారంభించగలదు

కాంగ్రెసేతర కొన్ని రాజకీయపక్షాలు నాయకులు కలసి పనిచేయ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. పశ్చిమబెంగాల్‌లో మంత్రివర్గం బర్తరఫ్ జరిగినప్పుడు స్వతంత్ర పార్టీ, జనసంఘంలోని కొందరు నాయకులు అనుసరించిన వైఖరిని విమర్శించారు రెండు కమ్యూనిస్టుపార్టీలనూ బహిష్కరించాలన్న స్వతంత్ర పార్టీ తీర్మానాన్ని ఉదహరిస్తూ, స్వతంత్ర పార్టీ వైఖరిని మితవాద కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి విమర్శించింది

బెంగాల్, పంజాబ్, హర్యానాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు తొలగింపుకుపట్టాయి కాంగ్రెసేతర ప్రభుత్వాలను తొలగించటానికి, కాంగ్రెసే ఒక నిర్ణీత పథకంతో వ్యవహరిస్తున్నట్లు అనిపించారు

జనసంఘం లోకసభ ఎన్నికలలో పోటీ చేయటాన్ని పార్టీ ప్రతినిధి ఒకరు విలేకరుల సమావేశంలో సమర్థిస్తూ నిర్ణీత కార్యక్రమం పైన మాత్రమే తమపార్టీ అలా చేసిందని అన్నారు

అంగీకృత కార్యక్రమాన్ని బీహార్ ప్రభుత్వం అమలు జరిపితేనే తమపార్టీ విశ్వాసమం మంత్రివర్గంలో వుంటుందని ఆయన చెప్పారు.

—:o:—

సభలు - సమావేశాలు

ప్రొఫెసరు వి. రామలింగస్వామి డాక్టరేటు డిగ్రీ పొందిన సందర్భంలో 10 వ తేదీ సాయంత్రం 4—30 గంటలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బెజవాడ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యాన విజయవాడ శ్రీదుర్గా భవనంలో అభినందన సభ జరుగుతుంది.

యూనిటరీ పరిపాలనా వ్యవస్థ

ఉపరాష్ట్రపతి సూచన

విశాఖపట్నం, డిసెంబర్ 9 : దేశం నేడు క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్నదని నేటి నిజాయితీలకు చేటు నాటిల్లుతున్నదని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విన్న లుక్కడ పేర్కొన్నారు. వ్యక్తిగత విజాయితీ, సాత్వికం దేశప్రయోజనం పెంపొందిస్తాయన్నారు. కుల తత్వం మతతత్వం, వర్గతత్వం దేశాన్ని నాశనం చేస్తున్నాయని అన్నారు

గత 15 సంవత్సరాలుగా యూనిటరీ పరిపాలనా వ్యవస్థ ఏర్పాటు కావాలని తాను చెప్పుతున్నానని రాని ఇంతవరకు అలా జరుగలేదని శ్రీ గిరి అన్నారు. న్యాయవాదులు దేశ ప్రజలకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. ఇక్కడి బార్ అసోసియేషనులో ఆయన ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసరావు సందర్భ సమర్పణ చేశారు.

ఢిల్లీ నుంచి విమానంలో విన్న పాయంత్రం ఉపరాష్ట్రపతి ఇక్కడకు వచ్చారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం థాణుపిళ్లై, రిజిస్ట్రార్ అడ్మిరల్ కె. ఆర్. నాయర్, కలెక్టర్ అబిడ్‌హుస్సేన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్, జిల్లా పరిషత్ అధ్యక్షులు రాజాసాగి సీతారామరాజు పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. ఎస్. రాజు పర్మశ్రీ హిల్డా లాజరస్ సాంఘిక సంక్షేమ సంస్థల సభ్యులు ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. శ్రీ గిరి అందరితోను పత్రికా విలేకరులతోను కరచాలనం చేశారు.

గవర్నర్‌కు సన్మానం

విశాఖపట్నంజిల్లా పరిషత్‌వారి స్వాగత పత్రానికి సమాధానం చెపుతూ జిల్లాలో సమీక్ష కార్యక్రమాలకోసం పంచసూత్ర పథకాన్ని అమలుపరచే విషయం రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు తనకు తెలియచేశారని రాష్ట్ర గవర్నర్ శ్రీ థాణుపిళ్లై అన్నారు.

పరిషత్ అధ్యక్షులు రాజాసాగి సీతారామరాజు స్వాగతపత్రాన్ని చదివారు. సమీక్ష కార్యక్రమాలు ప్రారంభించాలని, పోలవరం బ్యారేజి నిర్మాణం జరుగాలని, భూసార పరిశోధనాశాల ఏర్పాటు చేయాలని జిల్లాలో భూగర్భ గనుల పనులు పరిశీలించాలని స్వాగత పత్రంలో కోరారు.

19 రోజులో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి రాసీదులో మహామహ ఉపమతి లభించిన శ్రీ కొర్లి వెంటయ్యకు యిప్పటికిదిగా అయిదువేల రూపాయలకు చెక్కును ఆవన సభ్యుడు శ్రీ పి. సాంబమూర్తిరాజుకు గవర్నర్ యిచ్చారు.

జిల్లాలో సమీక్ష కార్యక్రమాలు యింకా ప్రారంభం కాలేదని రెవిన్యూమంత్రికి చెప్పుతూ అన్నారు కలెక్టర్ ఆబిద్ హుస్సేన్ అన్ని పనులు చేయగలరన్న అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. ప్రజలకి అర్థమైన యిబ్బంది కలదన్నారు. పోలవరం బరాజువంటివి ఇప్పుడు సాధ్యం కాజాలవని మాన్నారు. జిల్లా పరిషత్‌కు కూడా పంచాయితీలుగలదని జిల్లా పరిషత్‌నుంచి కూడా సహకారం లభించగలదని అన్నారు.

పరిషత్ కార్యక్రమాల కింద మంచినీటి బావులత్రవ్వవచ్చునన్నారు ప్రస్తుత కాలంలో సంపిన అన్ని పనులు ఒకేవర్యాయం చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాక పోవచ్చునన్నారు.

(స్వ. వి.)

పార్టీల మార్పిడి నిరోధానికి శాసనం ప్రయోజనకారికాదు

సత్సాంప్రదాయాలు ఏర్పాటుకావడం మంచిదని కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప సూచన

బెంగుళూరు, డిసెంబరు 9 : శాసనసభలకు ఎన్నికైనవారు ఒక పార్టీనుంచి మరోపార్టీకి ఎక్కువసంఖ్యలో మారే అలవాటును నిరోధించడానికి శాసనంచేసే ప్రయోజనం లేదనీ, అసలు అటువంటి శాసనం చేయడం, వెంటనే సాధ్యం కూడా కాదని కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ నిజలింగప్ప యు. ఎస్. ఐ. విలేకరులకు ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు.

పార్టీల మార్పిడి నిరోధానికి శాసనం చేస్తే మంచిదని మీరు భావిస్తున్నారా అని విలేకరి అడుగగా, ఈ ప్రశ్నకు ఉన్నపళంగా సమాధానం చెప్పడం సాధ్యంకాదని, దీనిని గురించి బాగా ఆలోచించాల్సి ఉందని అన్నారు.

ఏ రాష్ట్రంలోగాని శాసనసభా కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలనుంచి చీలివచ్చే సభ్యులను తమలో చేర్చుకోరాదని, అలా చీలివచ్చేవారు తిరిగి ఎన్నికలలో పోటీ చేయాలని కనీసం ఒక నియమం పెడతారా అని ప్రశ్నించగా, అందుకు శ్రీ నిజలింగప్ప ఒప్పుకోలేదు.

"ఉదాహరణకు ప్రతిపక్షాలలోవున్న ఒక సభ్యుడు, కాంగ్రెస్ సిద్ధాంతమే ఆదర్శప్రాయమని నమ్మకం కుదుర్చుకుని కాంగ్రెస్‌లో చేరదానికి వస్తే, అతనిని మాత చేరకుండా చేసినట్లయితే నేను పొరపాటు చేయడమే అవుతుంది. అయితే అంతమాత్రాన, పార్టీల నుండి చీలిరావడాన్ని నేను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నానని అనుకోవద్దు. అది సాకు సమర్థన.

ఇలాంటివాటిని శాసనంద్వారా కాకుండా సత్సాంప్రదాయాలద్వారా సాధించాలి. శాసనసభ్యులైనవారు ప్రజలకు బాధ్యతవహించే ప్రతినిధులు. అధికారదాహంతో పార్టీలు మారడం నేక, సిద్ధాంతంమీద నమ్మకంతో పార్టీలు మారితే మారవచ్చునని సంప్రదాయం నెలకొల్పుకోవచ్చునని శ్రీ నిజలింగప్ప సూచించారు.

భాషా సమస్య

కాంగ్రెసేతర పార్టీ, మద్రాసు రాష్ట్ర ప్రజల అభిమానాన్నిబట్టి నడిస్తే, ఉత్తరాదిని హిందీ రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని కోల్పోతుంది. అలాగే ఉత్తరాది రాష్ట్రాల ప్రజాభిమతాన్ని బట్టి నడిస్తే, హిందీవ్యతిరేక రాష్ట్రాల ప్రజల కోపానికి గురియవుతుంది. ఇది చాలా చిక్కుసమస్య. కాంగ్రెస్ నూతన అధ్యక్షుడుగా మీరేదైనా సమన్వయపూర్వకంగా చించారా? అని ప్రశ్నించగా, ఇది చిక్కుసమస్యే, పరస్పరం అవగాహన చేసుకోవడంపై ఈ సమస్య ఆధారపడి ఉంది అని ఆయన సమాధానమిచ్చారు.

ఒక ప్రాంతం ప్రజలు, మరో ప్రాంతం ప్రజలను అర్థం చేసుకునేలా చేయడమన్నదే ప్రస్తుతం ప్రధానంగా జరగాల్సింది. ఇది చాలా ముఖ్యమైన సమస్య. జాగ్రత్తగా ఆలోచించి వ్యవహరించాల్సి ఉంది.

ప్రశ్న : ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయం తర్వాత, మీరు సహా అనేకమంది కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ గుణపాఠాన్ని నేర్చుకోవాలంటున్నారు. ఏమిటా గుణపాఠం?

సమాధానం : ప్రజలతో సన్నిహితసంబంధం పునరుద్ధరించుకోవాల్సివచ్చే ఆ గుణపాఠం.

"మేము ప్రజలకు ఏదో కొంత మేలు చేశాం. నిజానికి గత 200 సంవత్సరాలలో సాధించినదానికన్నా కడచిన 20 ఏళ్లలో ఎంతో ఎక్కువ సాధించాం. అయితే ప్రజలకు ఈ సంగతి తెలియజెప్పలేకపోయాం. ప్రజల దగ్గరకు వెళ్లి, ఈ సాధించిన దేమిటో చెబితే, వారు అర్థం చేసుకోగలరు. ముందు ముఖ్యంగా జరగాల్సినది ఇదే.

ప్రశ్న : యువకులను కాంగ్రెస్‌లోకి ఎలా ఆకర్షించాలనుకుంటున్నారు. మీరేదైనా పథకం వూహించారా ?

జవాబు : యువకులు దేశానికి సేవచేయగల అవకాశాలకోసం అన్వేషిస్తూనే వున్నారు. వాళ్లను సంస్థలో చేర్చుకునిముఖ్యమైన కమిటీలలో నియమించడం ఉత్తమం.

—:o:—

న్యూఢిల్లీ, డిసెంబరు 8: నేపాల్‌లో భారత రాయబారిగా శ్రీ శేషన్నారాయణ స్థానే మాజీ సహకారశాఖ మంత్రి శ్రీ రాజ బహదూర్‌ను నియమించారు. డిసెంబరు చివరి వారంలో శ్రీ రాజబహదూర్ ఈ పదవి స్వీకరిస్తారు.

NATIONAL INSTITUTE OF ENGINEERING
Durgapuram Near Brahmananda Reddy Bridge
VIJAYAWADA—3.

ఏరోనాటికల్ & ఎలిక్ట్రమ్యూనికేషన్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సులు (భారత ప్రభుత్వంచే టి. ఇ. కి సమానముగా గుర్తింపబడినవి) కలవు. వేసవి ట్యూషనుముగా అడ్మిషన్లు ఆరంభమైనవి. పి. యు. సి. లేక VII పాసయి లేకపోతే సమానమైన పరీక్షలోత్తీర్ణులైన అభ్యర్థులు డిప్లొమాలోనుండి మినహాయింపబడెదరు. క్రొత్త బ్యాచ్ 27—12—67 నుండి. పరిపూర్తివైన గేట్లు, ప్రాక్టికల్ క్లాసులు, లాబులు, స్కాలర్ షిప్పులు ఇన్‌స్టిట్యూట్ నిర్వహించును. ప్రాస్పెక్టస్ : రు. 2—20.

ఎన్నో రకాలు ఎన్నుకోవడానికి రేడియోలు మరియు ట్రాన్సిస్టర్లు రు 125 లు మొదలుకొని వున్నాయి

వాటిని మీ స్నేహితుడైన మర్ఫీ డీలరు వద్ద యిరోజే చూడండి.

murphy

Murphy sets the standard



ఉపప్రధాన మంత్రి
శ్రీ మొరార్జీ దేశాయ్ కొరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
కర్మాగారమునకు ప్రారంభోత్సవం చేస్తారు
స్థలం: విశాఖపట్టణము, ఆంధ్రప్రదేశ్
శ్రీ గ్రాంధి రామమూర్తి శెట్టి సహాయం చేస్తారు.

ప్రపంచంలోని రెండు పెద్ద ప్రజాస్వామ్యములలోని వాణిజ్య నిర్మాణములు అంతర్జాతీయ సహకారంవల్ల ప్రైవేటు రంగంలో ఎంత గొప్ప పనులు జరుగగలవో డిసెంబరు 10, 1967న నిరూపిస్తాయి. భారతీయ-అమెరికా దేశాలలోని ప్రైవేటు రంగాలు సహకరించి ప్రపంచంలోకెల్ల అతి ఆధునికమైన, ఎరువుల కర్మాగారమును నిర్మించుటకు అవకాశమును కల్పించిరి. ఈ కర్మాగార స్థాపనవల్ల సమృద్ధిగా ఎరువుల విశ్లేషణకు, 70 నుండి 80 లక్షల ప్రజలకు ఆధికాహారము ఉత్పత్తి చేయుటకును, రూ. 16 కోట్ల రూపాయల విలువగల దిగుమతులకు సమానమైన ఎరువులను ఉత్పత్తి చేయుటకును వీల్పరుతుంది.
భారతీయులకు స్వాతంత్ర్యము వచ్చినప్పటినుండి వ్యవసాయిక—పారిశ్రామిక రంగాలలో అతి ప్రాముఖ్యమైన అభివృద్ధిని యీ కర్మాగారము సూచించుచున్నది.
కొరమాండల్ ప్రదేశీయులు తమ రైతులలో ఒకరు శ్రీ మొరార్జీ దేశాయ్‌తోకూడి కర్మాగారమునకు ఆరంభోత్సవం చేయుట మంచిదని తలంచి, శ్రీ గ్రాంధి రామమూర్తి శెట్టి ఈ భారీ పరిశ్రమ కర్మాగారమును ప్రారంభించుటకు ఆహ్వానించిరి. ఈయన అనకాపల్లికి చెందినవారు. ఆరంభోత్సవ సందర్భమున అమెరికా రాయబారి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల మంత్రులు హాజరౌతారు.

coromandel growmor
కొరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, పరేడ్ ప్లేస్ రోడ్, సికింద్రాబాద్, ఆంధ్ర ప్రదేశ్.

గంటల పంచాంగం

శ్రీ ప్లవంగనామ సం. మార్గశిర శు. నవమి ఆదివారం

1967 సం. డిశంబరు 10 ఆదివారం. నవమి: వ. 2.29 ఉ. భా. 11.29 వర్జ్యం: ఉ. 7.25 మొదలు 9.1[illegible] వరకు.

1967 సం. డిశంబరు 11 సోమవారం నవమి: దశమి: వ. 6.4 రేవతి: ఉ. 2.35, వర్జ్యం వ. 1.2 మొదలు 2.50 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేదని మొనలందిన
నరవర యప్రియము తన మనంబునకును ద
కొరులకు నవి సేయుకునికి
సహాయమును సరవ ధర్మ పథములెల్లనీ
సమోహారదమా

శ్రీ ప్లవంగనామ సం. మార్గశిర శు. నవమి ఆదివారం

అబ్దుల్లా సమస్య

—:o:—

షేక్ అబ్దుల్లాపై కొన్ని రకాల నిర్బంధాలను పడిలించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో ఆయన స్వేచ్ఛగా తిరగవచ్చు. ఎవరితో నైనా, ఎటువంటి విషయాన్ని గూర్చి అయినా మాట్లాడవచ్చు. రాజకీయాలు కూడా చర్చించవచ్చు. కాని బహిరంగ సభలలో మాట్లాడాలన్నా, విదేశీయులతో సంప్రదించడం, పత్రికల వారితో గోష్ఠి జరపడం మొదలైన పనులు ఏమన్నా చేయాలనుకుంటే, అప్పుడు మాత్రం ఆయన ప్రభుత్వ అనుమతిని పొందవలసి ఉంటుంది.

షేక్ అబ్దుల్లాను ఇప్పటికి చాలా కాలంగా డెటిన్యూగా నిర్బంధంలో ఉంచుతున్నారు. ఇది నిజంగా విచిత్రంగా కన్పించవచ్చు కాని, ఆయన్ను ప్రభుత్వం జాతీయ భద్రతి దృష్ట్యా నిర్బంధంలో ఉంచి ఉన్నది గనుక, ఆయనపై నిర్బంధాలను సడలించడంలో జాగ్రత్త అవసరమని వేరే చెప్పవలసిన అవసరం లేదు.

ఒకసారి నెహ్రూ చివరి రోజులలో శ్రీ అబ్దుల్లాను వదిలి పెట్టడం జరిగింది. విదేశాలకు వెళ్ళడానికి కూడా అనుమతించడం జరిగింది. కాని ఆయన ఆ చేసిన విడుదలను, ఆ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేశారని అనలేము. ఇందువల్ల గూడా ప్రభుత్వం ఆయన విషయంలో జాగరూకంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. భారత దేశం ప్రజాస్వామ్య దేశం గనుక, ఏ విషయాన్ని గురించి అయినా ఎవరి అభిప్రాయాలు వారికి ఉండవచ్చు. కాని తమ అభిప్రాయాలే సత్యము, ఇతరులవి కావు అనే పద్ధతి ప్రజాస్వామ్యం కాదు. అంతేగాక ప్రజాస్వామ్యంలో ఎవరి అభిమతాన్ని వారు సాధించుకోవడానికి వీళ్ళు ఉన్నాయి అయితే అవి చట్టబద్ధంగా, జాతీయ భద్రతకు భంగకారులు కాని విధంగా ఉండాలి. అది ప్రజాస్వామ్యానికి సీమ. ఆ సీమను అతిక్రమించినపుడు ఫలితాన్ని అనుభవించవలసి ఉంటుంది.

శ్రీ అబ్దుల్లా స్థితి ఇది అయినా ఆయన పట్ల ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తున్నదనే చెప్పవలసిఉంది. ఇప్పుడు ఆయనకు ప్రభుత్వం ఈ తీపి సంకల్పంతో ఇంకో అవకాశాన్ని ఇస్తున్నది. ఈ అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేయగలిగితే, అప్పుడు ప్రభుత్వం ఆయనయందు ఉంచిన విశ్వాసం సహేతుకమైనదని ఋజువు అవుతుంది.

శ్రీ అబ్దుల్లాను నిర్బంధంలో ఉంచిన కారణాన్ని కొందరు రాజకీయకక్షిగా భావిస్తున్నారు. రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా అటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాని అది సదుద్దేశ్యకాదు. రాజకీయ కక్షకు ఇచ్చట ఆస్కారమే లేదు. ఆ ఆస్కారం ఉన్న దేశాలే వేరు. ఆ దేశాలలో నిన్నటి మహానాయకులు ఇవ్వాళ దేశద్రోహులు, తుచ్ఛులు, కుట్రదారులు అయిపోతూ ఉంటారు. కొన్ని సందర్భాలలో ఆ కక్షు ఎంతదూరందాకా ఆ రకం దేశాలలో పోతుందీ అంటే, అప్పటికి అధికారంలో ఉన్నవారు తమకు గిట్టనివారిని నామరూప రహితం గూడా చేసి వేస్తారు. అదిప్రజాస్వామ్య ధర్మేతరమైన రాజ్యాలు అనుసరించే పద్ధతి.

భారత దేశంలో అట్లా కాదు. ఇచ్చట గూడా కక్షలు మొదలైనవి ఉండవచ్చును గాని, వానికి ఆ తీవ్రత ఉండదు. ఇప్పుడు శ్రీ అబ్దుల్లా విషయంలో అటువంటిది గూడా లేదు. ఇచ్చట జాతీయ భద్రత ఒక్కటే కారణం ఇప్పుడు గూడా శ్రీ అబ్దుల్లాపై ఈ నిర్బంధాలను ఈ మాత్రం తొలగించడాన్ని గూడా వ్యతిరేకించే వారు దేశంలో లేకపోలేదు. ఆయన పూర్తి విడుదలను కోరుతున్నవారు ఏ విధంగా దేశంలో ఉన్నారో, ఆ విధంగానే ఆయన్ను నిర్బంధంలోనే ఉంచాలనే వారు గూడా ఉన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ రెండు వర్గాలవారి అభిప్రాయాలను సమన్వయించుకొంటూ ఆయనపైనిర్బంధాలనుసడలించడానికి నిశ్చయించింది. శ్రీ అబ్దుల్లాను గురించి జరుపబడిన ఈ నిర్ణయం వ్యవహారంలో పార్లమెంటు సభ్యుల, ఇతరుల అభిప్రాయాలను గూడా పరిగణనలోనికి తీసుకొనడం జరిగిందని శ్రీ చవాన్ రాజ్యసభలో చెప్పనే చెప్పారు.

ఇకఇప్పుడు ఈనిర్ణయం సముచితమైనదేనని, తన మీద వున్న ఇతర నిర్బంధాలను గూడా తొలగించడానికి అనువైన పరిస్థితి ఏర్పడిందని ఋజువు చేసుకోవలసిన విజ్ఞత, తద్విధంగా వ్యవహరించవలసిన బాధ్యత షేక్ అబ్దుల్లా మీద ఉన్నది.

పుట్టకు రంపు మందు మంటి పాలు

హృషీకేష్ సంస్థలో సంఘటన: రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 : ఒక భారతీయ శాస్త్రవేత్త తయారు చేయబడి, హృషికేష్ లోని యాంటిబయోటిక్సు కర్మాగారంలో నిల్వపుంచబడిన పుట్టకురుపు మందు, పాత పెట్టుకు బదులు నాలవయబడిందని, పెట్రోలియం, రసాయనశాఖ సహాయమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు లోకసభలో శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ ప్రశ్నకు జవాబుగా తెలిపారు. దర్యాప్తులో ఈ విషయం వెల్లడైనదని ఆయన చెప్పారు.

కేంద్ర సరుకుశోధనసంస్థ ఈ ప్రాణాంతకమైన చర్యకు పాల్పడి, దాని ధ్వంసం చేయడానికి ఏవిధమైన చర్యనైనా చేపట్టాలేకపోయిన లోపంపైన దర్యాప్తు జరిపి, నివేదిక సమర్పించిందని, ఈ నివేదిక ప్రకారం ఒక బాంబాయి సంస్థ భవనంలో కొన్ని పత్రాలు దొరికినప్పటికి, ఈ ప్రాణాంతక ధ్వంసం చేయడానికి సూత్రధారులగురించి అందులో దాఖలా లేవని ఆయన పేర్కొన్నారు.

అంతకుముందు పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ ఆశోక్ మెహతా మాట్లాడుతూ, హృషికేష్ సంస్థ ఫలితాల సాధనలో జాప్యం జరుగుతున్నదని, ఈ సంస్థను మెరుగు పర్చడానికి కొన్ని చర్యలు, పునర్వ్యవస్థీకరణలు జరపవలసి వున్నదని చెప్పారు.

(యు. ఎన్. ఐ.)

మద్రాస్‌నుంచిఅమెరికాకు కారు టైర్ల ఎగుమతి

ఇండియానుంచి అమెరికాకు కారు టైర్ల ఎగుమతి చేయటం అంటే దక్షిణ భారత దేశానికి "బ్లీడింగు మద్రాసు" చేతన వస్త్రం దిగుమతిచేసుకొనటం అన్నట్లుగా కనుపించవచ్చు. కాని ఇది నిజమే. ఇటీవలనే మద్రాసు రబ్బరు ఫ్యాక్టరీ అమెరికాకు టైర్లను ఎగుమతి చేసింది.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీసి. ఎన్. అణ్ణాదురై అమెరికన్ కాన్సుల్—జనరల్ డాక్టర్ ఆల్బర్ట్ బి. ఫ్రాంక్లినేకి ఒక ఉత్సవంలో కొన్ని టైర్లను లాంచనప్రాయంగా అందజేశారు.

ఎగుమతులద్వారా విదేశమారక ద్రవ్యార్జనకు భారతదేశం చేస్తున్న కృషిలో ఇదొక విశిష్ట సంఘటన. అంతేకాదు. అదే భారతదేశంఅనూచానంగా ఎగుమతి చేస్తున్న వస్తువులు గాక సరికొన్ని ఇతరవస్తువులను కూడా ఎగుమతుల జాబితాలో చేర్చటానికి జరిగేకృషికి ఇది ఫలితం.

వాళ్లేళ్లనాడు మాత్రమే పని ప్రారంభించిన ఒక ఫ్యాక్టరి ఇటువంటి సరుకులను ఇంత తక్కువ కాలంలో ఎగుమతిచేయ లగటం విశేషమే. టైర్లుతయారు చేయటంలో ఈ ఫ్యాక్టరి సిబ్బంది సామర్థ్యానికి, యాజమాన్యం వారి తెలివితేటలకు, ఈ సంస్థలోని అమెరికన్ భాగస్వాములు ఏర్పాటుచేసిన సాంకేతిక శిక్షణ కార్యక్రమ విజయానికి ఈ టైర్లు ఎగుమతి ప్రతీకనుంటిది. అమెరికాలో ఈ రంగంలో 50 సంవత్సరాల అనుభవంగల మాన్స్‌ఫీల్డ్ టైర్‌అండ్ రబ్బర్ కంపెనీ మద్రాసురబ్బరు ఫ్యాక్టరిలో భాగస్వామి.

ఎగుమతి నిమిత్తం తయారుచేసిన టైర్లు అమెరికాలో పందెపుకార్లకు ఉపయోగిస్తారు. తాల భరితైన ఈకార్లు గంటకు 100 మైళ్లకుమించిన వేగంతో పోతాయి. మామూలుగా టైర్లుధరకు దీని ధర రెట్టింపు ఉంటుంది.

మద్రాసు రబ్బరుఫ్యాక్టరినుంచి ఈటైర్లు కొనటానికి అమెరికానుంచి ఆర్డర్లు ఉన్నాయి. ఈటైర్ల ఎగుమతి వల్ల ఏటా లక్షల రూపాయిలకు సమమైన విదేశీ ద్రవ్యం భారతదేశానికి లభిస్తుంది.

ఈటైర్లు తయారుచేయటానికి కావలసిన ఆయిలులను తదితర సరికొరలను అమెరికన్ కంపెనీ మద్రాసు కంపెనీ ఉచితంగా బదులు ఇచ్చింది. 1916 సంవత్సరంలో ఈ టైర్లను తయారుచేస్తామని మాన్స్‌ఫీల్డ్ సంస్థ ప్రెసిడెంట్ జేమ్స్ పాచ్ పోమ్మర్ ప్రకటించిన తరువాత సంవత్సరం తిరుగకముందే ఇప్పుడు ఈటైర్లఉత్పత్తి మంచి పూవులో జరుగుతున్నది.

ఇదిగాక, బోట్ (పెంబులర్ టైర్లు కూడా తయారుచేసి అమెరికాకు ఎగుమతి చేసే విధముగా మద్రాసుకంపెనికి రాయబారాలు జరుపుతున్నది.

ఈసంస్థ మొదటినుంచి కూడా ఎగుమతుల దృష్ట్యానే సరుకు ఉత్పత్తిచేయాలనేలలో పనితో ఉంటున్నది. మద్రాసు ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించి ఆరు నెలలయినా నిండకముందే టైర్లూ, ట్యూబులూ ఎగుమతి చేయ ప్రారంభించింది. ఇదిగాక దేశంలో వాడటానికి కూడ రకరకాల టైర్లు తయారు చేస్తున్నది. ఈ సంస్థ అమ్మే మాన్స్‌ఫీల్డ్ టైర్లకు ఇతరదేశాలలో మంచిగిరాకీ ఉన్నది. శతకంపెనికి ఇంతవరకు 1967—68 సంవత్సరానికి వివిధ దేశాలనుంచి 50 లక్షల రూపాయిల మేరకు టైర్లు కావాలని ఆర్డరు వచ్చాయి.

ఇప్పుడు ఈ ఫ్యాక్టరీ దాదాపుదానికి రెట్టింపు తయారీ శక్తిమేరకు సరుకు ఉత్పత్తి చేస్తున్నది. ఇప్పుడు రోజుకు సగటున 1000 టైర్లూ ట్యూబులూ తయారు చేస్తున్నది. 1200 చేయగలశక్తి ఉన్నది.

ఈవరిశ్రమకు అమెరికా ప్రభుత్వం తన పి. ఎల్. 480 (కూలే) నిధులనుంచి 75 లక్షల రూపాయలదాకా అప్పులభించింది.

ఈసంస్థ ఉత్పత్తి తొలిదశలో అమెరికన్ మాన్స్‌ఫీల్డ్ సంస్థ నిపుణులు పలువురువచ్చి చాల రోజులపాటు ఉండే, స్థానికి సిబ్బందికి శిక్షణఇస్తూ ఉత్పత్తి ప్రారంభించటంలో తోడ్పడ్డారు. ఈసంస్థ సిబ్బందిలో పలువురు ఉన్నతోద్యోగులు అమెరికాలో మాన్స్‌ఫీల్డ్ ఫ్యాక్టరీలో ప్రత్యక్షానుభవం గడించివచ్చారు. అక్కడ వీరు అతి ఆధునిక సాంకేతిక పద్ధతుల తెలుసుకున్నారు.

ఇప్పుడీఫ్యాక్టరీలో సైకిలు టైర్లు ఉత్పత్తికి ఏర్పాట్లుజరుగుతున్నాయి. ఏటా 20 లక్షలదాకా సైకిలు టైర్లు తయారు చేయాలని సంకల్పం.

పంచదార కిలో రు 5

గుంటూరు మార్కెట్‌లో పరిస్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, డిశంబరు 8 : ప్రభుత్వం 40 శాతం పంచదారపై కంట్రోలు తొలగించిన తర్వాత గుంటూరులో కిలో పంచదార మార్కెట్‌లో 5 రూపాయలకువిక్రయించబడుతున్నది. నవంబర్ 25వ తేదీన బజారులో క్వింటాల్ రు. 235లు వున్న పంచదార ధర ఇప్పుడు రు. 420కు పెరిగింది. చిల్లరగా కిలో 5 రూపాయలకు విక్రయిస్తున్నారు.

40శాతం సరుకుపై కంట్రోలు తొలగించినప్పటి నుంచి సరఫరా అధికారులు హోటళ్ళవారికి పంచదార సప్లయి నిలిపివేశారు. అధికధరకు పంచదార కొనుగోలు చేసి వ్యాపారం చేయడం హోటళ్ళవారికి యిబ్బందిగా వున్నది. పంచదార, గోధుమ, గోధుమ ఉత్పత్తులు నవంబర్ మాసంలో సరఫరా చేయలేదని ఈ విషయంలో తగు చర్యలు తీసికొనవలసిందని హోటల్ యజమానుల సంఘం కార్యదర్శి శ్రీ శీలం వెంకట్రావునాయకత్వాన సుమారు 80 మంది హోటళ్ళవారు నిన్న కలెక్టర్‌ను కల్సుకొని విజ్ఞప్తి చేశారు. పంచదార తాము సరఫరా చేయజాలమని గోధుమ గోధుమ ఉత్పత్తులు యథావిధిగా సరఫరా చేస్తామని కలెక్టర్ హోటల్ యజమానుల ప్రతినిధి వర్గానికి వాగ్దానం చేశారు. పంచదార సరఫరా నిలిపివేయడంవల్ల హోటళ్ళ నిర్వహణ కష్టసాధ్యంగా తయారైనదని హోటల్ యజమానుల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. వెంకట్రావు తెలియజేశారు. హోటళ్ళవారికి కూడా వినియోగదారులవలె కూడాలని ఆయన అన్నారు.

పీరేంద్రసింగ్ రిట్ దరఖాస్తు

స్వీకారానికి పంజాబ్, హర్యానా హైకోర్టు నిరాకరణ

చండీఘర్, డిసెంబరు 8 : హర్యానా శాసన సభను రద్దు చేస్తూ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెడుతూ భారత రాష్ట్రపతి చేసిన ఉత్తరువు రాజ్యాంగరీత్యా చెల్లనేరదని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ రావు వీరేంద్రసింగ్‌రాజ్యాంగంలో226,227 అధికరణల క్రింద విన్న పంజాబ్ హర్యానా హైకోర్టులో దాఖలు చేసిన రిట్ దరఖాస్తును హైకోర్టు కార్యాలయంవారు నేడు వారి న్యాయవాదికి త్రిప్పి పంపారు.

రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం భారత రాష్ట్రపతిని ప్రతివాదిగా పేర్కొనాలని ఈ రిట్ దరఖాస్తు చండీఘర్‌లోని పంజాబ్ హర్యానా హైకోర్టుకుకాక ఢిల్లీలోని హైకోర్టుకు సంబంధించినదని హైకోర్టు కార్యాలయంవారు అభ్యంతరం తెలిపారు.

జంటనగరాలకు తెలంగాణాబియ్యం

రెవిన్యూ మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 9: తెలంగాణాలో పండిన పులుగరకబియ్యం రేషన్ దుకాణాల ద్వారా జంటనగరాలలో సప్లయి చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ధాన్య సేకరణముమ్మరంగా సాగడంతోను, హార్వెస్టింగ్‌కి కొత్త సరుకు రావడంతోను నగరంలోని రేషను కార్డుదారులకు పులగరకబియ్యం సప్లయి చేయడం ప్రభుత్వానికి యిప్పుడు సాధ్యమవుతుందన్నారు.

గత రెండు నెలలుగా నగరంలోని రేషను కార్డు దారులకు పట్నీయి చేస్తున్న బియ్యం చాల నాసిరకంగా ఉన్నాయని చెప్పగా మంత్రి పై విధంగా తెలియజేశారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 : బాలత్‌లో అధికార పర్యటన నిమిత్తం యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో జనవరి 22, 26 తేదీల మధ్య ఇక్కడకు రాగలరని తెలుస్తున్నది.

సభ్యులకు ఇంగ్లీషులో, లేదా హిందీలో మాటాడేహక్కుఉంది

లోకసభలో సభాపతి నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 8 : ఏ సభ్యుని కైనా తన ఇష్టం ప్రకారం ఇంగ్లీషులోగాని హిందీలోగాని ప్రశ్నలు అడిగే హక్కు ఉన్నదని నేడు లోకసభలో సభాపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి స్పష్టం చేశారు.

ఒక సభ్యురాలు శ్రీమతి సుశీలా రోహతగి ఇంగ్లీషులో ఒక ప్రశ్న వేయగా, అదేపై చేసిన అనుబంధప్రశ్నపై వ్యాఖ్యానానికి ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రామ్‌సేవక్ యాదవ్‌ను మందిలిస్తూ, శ్రీ సంజీవరెడ్డి పై విధంగా చెప్పారు. అనేచర్చను శ్రీ యాదవ్ షరాం షరాం అని వ్యాఖ్యానించినందుకు తమ నిరసన తెలియజేస్తున్నానని, అవిధంగా అనడం సమంజసం కాదని, యీ విషయాన్ని గుర్తించవలసిందని సభవారిని కోరుతున్నానని సభాపతి అన్నారు.

పశుసంవర్ధన ఛాన్సలర్ డాక్టర్ కిచ్లూ యిటీపై పార్లమెంట్‌లో చేసిన ప్రకటనపై శ్రీమతి సుశీలా రోహతగి ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఇంగ్లీషులో సమాధానం చెప్పడానికి ఎస్. ఎస్. పి. సభ్యుడు అభ్యంతరం చెప్పారు. ప్రధాని సమాధానం యిస్తూ, హిందీలో మాట్లాడడానికి తమకు అభ్యంతరం లేదని, కాని సభ్యులు ఇంగ్లీషులో ప్రశ్నిస్తే ఇంగ్లీషులోనే సమాధానంచెప్పే సాంప్రదాయాన్ని తాము పాటిస్తున్నామని చెప్పారు.

ఎస్. ఎస్. పి. సభ్యునివర్యకు హిందీభాషేతర రాష్ట్రాల సభ్యులు పెక్కుమంది కోపాలిస్తున్నారు.

ఏ సభ్యుడయిన ఇంగ్లీషులో మాట్లాడితే ఆయనను అవమానపరుస్తున్నారని శ్రీ అనందన్ నంబియార్, శ్రీ శ్రీకంటన్ నాయర్ ప్రభృతులు సభాపతికి ఫిర్యాదు చేశారు.

హిందీరాష్ట్రాలకువెందినవారు ఇంగ్లీషులో మాట్లాడినప్పుడుమాత్రమే తాము అభ్యంతరం చెపుతున్నామని శ్రీ మధుదండవతే అన్నారు.

ఆతర్వాత శ్రీమతి రోహతగి ఒకఅనుబంధ ప్రశ్నను ఇంగ్లీషులో వేయగా, శ్రీ యాదవ్ 'సిగ్గు, సిగ్గు' అని హిందీలో కేకలు పెట్టారు.

శ్రీమతి రోహతగి జవాబిస్తూ, ప్రశ్నలు వేయడానికి ఫలానాభాషనే వినియోగించాలన్న తీర్పు ఏదీ లేదని, అలాంటి తీర్పులేనంతకాలం సభ్యులు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని ప్రశ్నలు వేయవచ్చునని చెప్పారు. అయితే హిందీపట్ల ప్రేమాభిమానాల విషయంలో తాము ఎవరికి తీసిపోమని, కాని కాన్పూరులోని తమ ఇంటిపై దాడిచేసి, దానిని పాడుచేయడం సిగ్గుచేటనీ అన్నారు.

శ్రీ యాదవ్‌వ్యాఖ్య "పూర్తిగా అనుచితమైనదని సభాపతి శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయపడ్డారు.

సభాపతి మాట్లాడుతూ, హిందీరాష్ట్రాలనుంచి వచ్చిన సభ్యులంతా హిందీలో మాత్రమే మాట్లాడాలనే వాదనను తాము అంగీకరించజాలమన్నారు. హిందీయేతరరాష్ట్రాల సభ్యులు ఎవరైనా కావాలనుకుంటే హిందీలో మాట్లాడవచ్చునని, అలాగే హిందీరాష్ట్రాలవారు ఇంగ్లీషులో మాట్లాడవచ్చునని అన్నారు. అభ్యంతరాలను తాము అంతగా పట్టించుకోమనీ, కాని సభలో ఒక సభ్యురాలిపట్ల అవలంబించిన పద్ధతి సమంజసమైనది కాదని తాము భావిస్తున్నామని అన్నారు.

పరాం (సిగ్గు) పదాలను రికార్డునుంచి తొలగించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మహిమ్ అహ్మద్‌ఖాన్ ప్రతిపాదించారు. కాని ఆ పదాలను తాము రికార్డునుంచి తొలగించదంచుకోలేదని సభాపతి చెపుతూ, వాటిని అప్రసభ్యుడు యువర్యకు విచారం చెందాలన్న భావంతో యీ మాటలను రికార్డులోనే ఉంచుదామన్నట్లు తెలిపారు.

బ్రహ్మజ్ఞానం ద్వారానే బ్రహ్మ సాక్షాత్కారం

శృంగెరిస్వామి ఉద్ఘాటన

విజయవాడ, డిశంబరు 9: అందరు బ్రహ్మవిద్యను అభ్యసించటం అవసరమని బ్రహ్మవిద్యద్వారా బ్రహ్మజ్ఞానం, బ్రహ్మజ్ఞానం ద్వారా బ్రహ్మసాక్షాత్కారం లభించగలదని యీ ఉదయం యిక్కడ శ్రీ శృంగేరిస్వామి స్పష్టం చేశారు.

ఈశ్వర్‌పేట రాజగోపురానికి ఏభిలోని శ్రీ దత్తాత్రేయ ఆశ్రమంలో శ్రీ స్వామి వారు శంకర ఆద్వైత విద్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ త్రిపుర సుందరీదేవి రజత విగ్రహాన్ని కూడా అక్కడ ప్రతిష్ఠించారు.

శ్రీ దత్తాత్రేయ ఆశ్రమ స్థాపకులు శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతీస్వామి (పూర్వాశ్రమంలో డా: పి. ఎస్. గిరి) స్వామివారికి పుష్పాంజలి సమర్పించారు. వారి కుటుంబీకులు స్వామివారికి పాదపూజ చేశారు. శ్రీ ముదికొండ పిచ్చయ్య శాస్త్రిగారు శ్రీలలితా త్రిపుర సుందరీ పీఠం తరపున శ్రీ స్వామివారికి స్వాగత పత్రం సమర్పించారు.

స్వాగత పత్రానికి సమాధానం చెబుతూ శ్రీ స్వామి "విజయవాడ పట్టణం అంతా బ్రహ్మ విద్యానిలయం గావుంది. కృష్ణలీలల దుర్గా అమ్మవారి దేవాలయ ప్రాంగణాన ఒక శంకర మఠం, శ్రీ ముదికొండ వెంకట్రామ శాస్త్రిగారి బ్రహ్మవిద్యా భవనంలో నిత్యం బ్రహ్మవిద్యా ప్రవచనం యిక్కడ బ్రహ్మ విద్యాలయం నిర్వహింపబడుటం ఎంతో సంతోషం గావుంది.

శ్రీ విద్యా శంకర భారతీస్వామి పూర్వాశ్రమంలో కూడా తమజీవితాన్ని భగవదారాధనతో గడుపుతూ తమ ఎశ్వర్యాన్ని కూడా బ్రహ్మ విద్య ప్రచారానికి వినియోగించేవారు. ఆశ్రమ స్వీకారంచేసిన తరువాత కూడా ఆశ్రమ ధర్మాలను దృఢంగా పాటించాలని గాఢసంకల్పంగల వారు. అందువల్ల యీ విద్యాలయం ఆదర్శ విద్యాలయంగా రూపొంది బ్రహ్మవిద్య వేత్తలకు గోష్ఠికి, సమావేశానికి బ్రహ్మవిద్యా ప్రచారానికి నిలయంగా రూపొందగలదని ఆశించారు.

అంతకు ముందు శ్రీ స్వామివారికి బ్రహ్మ విద్యాభవనంలో శ్రీ ముదికొండ వెంకట్రామ శాస్త్రిగారు స్వాగత పత్రం సమర్పించారు. వారి కుటుంబీకులు శ్రీ స్వామివారికిపాదపూజ చేశారు. బ్రహ్మవిద్యా విద్వాంసులు శ్రీ వెంకట్రామశాస్త్రి బ్రహ్మవిద్యా ప్రచారానికి చేస్తున్న సేవలను శ్రీ స్వామివారు ప్రశంసించారు.

ఈ ఉదయం శ్రీ స్వామివారు శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రంలో శ్రీ శారదాచంద్రమౌళీశ్వరుల పూజాదికాలు నిర్వహించారు. స్థానిక సంఘ సభ్యులు పలువురు ప్రముఖులు స్త్రీ పురుషులు యీ కార్యక్రమాలలో పాల్గొని శ్రీ స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు.

శంకరమఠం

నిన్నరాత్రిబ్యాండు మేళాలతో, బాణా సంచా పదర్శనలతో శ్రీ శృంగేరిస్వామి పూరేగింపుతో శంకరమటం చేరుకున్నారు.

అక్కడ శంకర మటం తరపున కార్యదర్శి శ్రీ వెంకటి నిర్వీకారరావు సతీ సమేతంగా స్వామివారికి ఫలాలు పాదపూజ చేశారు. తరువాత శ్రీ శంకర మటాంతర్గత విద్యాపోషక సంఘ పక్షాన అధ్యక్షులు శ్రీ సమరపుర్తి సీతారామ శాస్త్రి స్వాగత వచనం సమర్పించారు.

సమాధానమిస్తూ శ్రీ స్వామి ఈశ్వరసంకల్పం వుంటే అసాధ్యమనుకున్నది సాధ్య మవుతుంది అని స్పష్టం చేశారు. పతివుంది సత్పురుషుల హృదయాలలోని సత్సంకల్పమే ఈశ్వర సంకల్పం అని వివరం చేశారు.

అనంతరం శ్రీ ఎన్. సూర్యారావు గారి బృందం చేరారు. శ్రీ రాంపిల్ల వెంకటాచార్యులు గారు, శ్రీ పి. అప్పారావు మృదంగం వాయించారు.

శ్రీ స్వామి ఉత్తర భారతయాత్ర ఆద్వైత బ్రహ్మవిద్యా ప్రచారానికి చేసిన పర్యటనలో సినిమా నటులు కూడా భాగస్వాములను చేసి తిరిగి శృంగేరీ చేరుతూ, శ్రీశైలంలో శంకర మట ప్రారంభోత్సవం శంకర ప్రతిష్ఠ చేయబోతూ విజయవాడకు విచ్చేశారు.

ఆర్థిక వ్యవస్థ లోపాలకు జాతీయీకరణ పరిష్కారంకాదు

శ్రీ జి. ఎల్. మెహతా ప్రసంగం

హైదరాబాదు, డిసెంబరు 8: ఏ దేశంలోగల లాభాలకు కొలమానం అంగీకరించాలి. నోషనలైజేషన్, వ్యవస్థాత్మకం అయినది. కృషిలో కూడికగది అని అన్నారు.

జాతీయీకరణ, స్వేచ్ఛ వ్యాపారం మధ్య ఏది మంచిది అనే చర్చ నిష్ప్రయోజనం అని ఆయన అన్నారు.

"పేనేబిమెంటు, పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యాపారం అనే కీర్తిక క్రింద శ్రీ మెహతా ప్రసంగ వ్యాసం, వారు రాలేక పోవటం చేత సభలో చదువబడింది.

దేశంలో పారిశ్రామిక ప్రగతి ఆలిగినా, సమతూకంలో అరుగలేదన్నారు. నిర్వహణ స్థానమలకు మించి పారిశ్రామికాభివృద్ధి అధిక పరిమాణంలో జరిగిందని ఆయన అన్నారు.

పేనేబిమెంటు కంట్రోలులో ఆధునిక సాధనాలను ఉపయోగించకపోవటం, ప్రస్తుత పేనేబిమెంటు వ్యవస్థలో లోపం అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రయివేటు, సిద్ధికు రంగాలు రెండింటిలో కూడా అధికార కేంద్రీకరణ అతిగా జరగటం నిరోధించాలనీ, చొరవను అణచివేసే పద్ధతిని తొలగించాలనీ ఆయన తమ ప్రసంగంలో అన్నారు.

న్యకాపరమేశ్వరి అన్నసత్రం

అనంతరం శ్రీ స్వామి శ్రీ కన్యకా పరమేశ్వరీ అన్న సత్రంలో రత్నగర్భ గణపతి సమేత శ్రీ శారదా చంద్రమౌళీశ్వరులకు పూజాదికాలు నిర్వహించారు. అంతకు ముందు అన్న సత్రం కమిటీ అధ్యక్షులు, ఆప్పోన సంఘ అధ్యక్షులు శ్రీ బయన వీరరాఘవరావు సతి సమేతంగా ధూళిపాదపూజ చేశారు. అనంతరం 'కలుణశ్రీ' శ్రీజంధ్యాల పాపయ్యశాస్త్రి రచించిన 'శారదాస్తుతి' శ్రీజంధ్యాల పశుపతి శంకర్‌గానం చేశారు. తరువాత ఆప్పోన సంఘ కార్యదర్శి శ్రీ మనికొండ కాశీ విశ్వనాథం సన్మానపత్రం సమర్పించారు.

సమాధానమిస్తూ శ్రీ స్వామి ఈశ్వరసంకల్పం వుంటే అసాధ్యమనుకున్నది సాధ్య మవుతుంది అని స్పష్టం చేశారు. పతివుంది సత్పురుషుల హృదయాలలోని సత్సంకల్పమే ఈశ్వర సంకల్పం అని వివరం చేశారు.

అనంతరం శ్రీ ఎన్. సూర్యారావు గాత్ర బృందం చేరారు. శ్రీ రాంపిల్ల వెంకటాచార్యులు గారు, శ్రీ పి. అప్పారావు మృదంగం వాయించారు.

శ్రీ స్వామి ఉత్తర భారతయాత్ర ఆద్వైత బ్రహ్మవిద్యా ప్రచారానికి చేసిన పర్యటనలో సినిమా నటులు కూడా భాగస్వాములను చేసి తిరిగి శృంగేరీ చేరుతూ, శ్రీశైలంలో శంకర మట ప్రారంభోత్సవం శంకర ప్రతిష్ఠ చేయబోతూ విజయవాడకు విచ్చేశారు.

లేఖలు

ఎస్.ఎస్.ఎల్.సి. విద్యార్థులకు వయో పరిమితి

అయ్యా!

1953 మార్చి తర్వాత జన్మించిన విద్యార్థులు మార్చి 1968 లో జరుగు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు కూర్చుండరాదని పచ్చిన ప్రభుత్వ ఉత్తర్వు యింతవరకు పరీక్షకు వెళ్ళవచ్చునని ఎంతో ఆశతో చదువుచున్న విద్యార్థులకు తీరని వ్యథ కల్గించినది. విద్యా సంవత్సర ప్రారంభమునందే యీ ఉత్తర్వు వచ్చినచో యింతవరకు అయిన ఖర్చు, విద్యార్థులకు శ్రమతప్పేది. ఇంక మూడు నెలలలో పరీక్షలనగా యీ ఉత్తర్వువచ్చుటచేత ఎంత బాధకల్గించుచున్నది. చదువు విషయములో యితర దేశములకంటే మనదేశము వెనుకబడియున్న యీ స్థితిలో ఉత్సాహముతో చదువు విద్యార్థులకు యిట్టి ఆంక్షలు గొడ్డలి పెట్టు వంటివి. గాన ప్రభుత్వం యీ విషయమై పునరాలోచించి, మార్చి 68 పరీక్షకు యీ విద్యార్థులు పెళ్ళులకు అనుమతినివ్వండనే పంపించగోరుచున్నాను.

(రామవరప్పాడు) కె. వీరభద్రశాస్త్రి.

• • •

అయ్యా!

అత్యధికోత్పత్తి, ఆర్థిక పురోగతి ప్రధాన లక్ష్యంగా వుండాలి

భారత వాణిజ్య మండలి వజ్రోత్సవాలను ప్రారంభిస్తూ ప్రధాని ఇందిరా గాంధి ఉద్బోధ

బొంబాయి, డిసెంబర్ 9

ఉత్పత్తిని అత్యధికం చేసి, ఆర్థిక పురోగతిని తీవ్రతరం చేయటం దేశపు ప్రధాన కర్తవ్యమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిచ్చట ఉద్బోధించారు

భారత వాణిజ్య మండలి వజ్రోత్సవాలకు భారత ప్రధాని ప్రారంభోత్సవం చేస్తూ యీ దశలో మనం నిజాయితీ సాధించ లిగితే భవిష్యత్‌లో ప్రజలకు నమ్మకం పుంటుందని, ఆత్మవిశ్వాసం కలుగుతుందని అన్నారు.

ఒక సాంకేతికదశనుండి మరొక సాంకేతిక దశకు మారటంవలననే మనం యిప్పుడు ఇబ్బందులలో వున్నాము. దేశం యిప్పుడు రెండవ పారిశ్రామిక విప్లవంలో వున్నది. అందులో నున్న వద్దతులు, ప్రభుత్వరంగంలోనూ, వాణిజ్య రంగంలోనూ ఎంతో వెనకబడి వున్నాయి. పారిశ్రామికవేత్తలు మార్పులు అంటేనే భయపడుతున్నారు. ప్రతిదానికి ప్రభుత్వంపై ఆధారపడి వున్నారు అని ప్రధాని విమర్శించారు.

స్వయం సమృద్ధి సాధనకై అత్యధికోత్పత్తి జరగాలి. ప్రతిరంగంలో స్వయం సమృద్ధి సాధనకై కృషిచేయాలి. ప్రజాస్వామ్య మనూ జంలో స్వయంక్రమశిక్షణ ఎంత ఉత్తమమైనది. దానిని పారిశ్రామికవేత్తలు పాటించేటట్లు యీ మండలి కృషిచేయాలి అని శ్రీమతి గాంధి అన్నారు.

ప్రభుత్వంలోను, పారిశ్రామిక రంగంలోను మాతోత్సాహం కలుగనలేనని ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని యుక్తిగా వినియోగించుట అలవర్చుకొనాలి అప్పుడే దేశానభివృద్ధి తీర్చగలమని ప్రధాని అన్నారు.

దేశ స్వాతంత్ర్యంలో రెండు దశాబ్దాలు గడిచిపోయి, మూడవ దశాబ్దంలో అడుగుపెడుతున్నాము. ఇటీవల భారతదేశంలోని వ్యవసాయరంగంలో ఎటువంటి విప్లవం వచ్చినదో మనకు తెలుసు. మనం సాధించిన దానిని మర్చిపోరాదు. కేవలం సమస్యలను తలచుకొంటూనే విచారిస్తూ కూర్చొనరాదు. నిజానికి ప్రపంచంలో ప్రతిదేశమూ ఒకప్పుడు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొనటం వాటిని పరిష్కరించుకొనటం జరిగింది. అని శ్రీమతి గాంధి అన్నారు.

అందుబాటులోవున్న శక్తి సక్రమంగా వినియోగించుకొనక పోవటం చేతనే పరిశ్రమలలో మనవారు అనేకం వుత్పన్నమైనవని. దేశవనరుల శక్తిలో నమ్మకంపుంటే మన మనుషులు చేయగా పరిష్కారం అవుతాయి అని ప్రధాని అన్నారు.

ఇటీవల మోయిం అవశ్యకత మనకు ఎంతోవున్నదనీ మన దేశం చెబుతూ, విదేశ ధనం మనకే మనం స్వయం సమృద్ధి సాధించుకొనగలమనీ, సాంకేతిక పరిజ్ఞానం సంపాదించుకొనగలమనీ అన్నారు.

—:o:—

విజయవాడకు నేడే ఉప ప్రధాని రాక

ఏర్పాటుపై సిటి కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

విజయవాడ, డిసెంబర్ 9: విజయవాడ సిటీకాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ వి. ఎస్. రాజు ఈ కింది ప్రకటన చేస్తున్నారు:

"భారత ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ డిసెంబర్ 10వ తేదీ ఆదివారం మధ్యాహ్నం విజయవాడ వస్తున్నారు. ఆయన ఆదివారం మధ్యాహ్నం 3, 3.30 గంటల మధ్య గన్నవరం విమానాశ్రయం నుంచి కారులో ఏలూరు రోడ్డు మీదుగా ఆటోనగర్ వెడతారు. అక్కడ నుంచి 4, 4.30 గంటల మధ్య బందరురోడ్ గాంధీజీ మున్సిపల్ హైస్కూల్, పరస్పర టాకీస్ రోడ్డు మీదుగా చిల్డ్రన్స్ మ్యూజియం, తర్వాత పరస్పర టాకీస్ రోడ్డు మీదుగా గాంధీ పర్వతం సందర్శించి, పిదప గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జరిగే బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. సమీపాన రాత్రి 7, 7.30 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి వెడతారు.

బహిరంగ సభలో పాల్గొనేవారికి ప్రత్యేకమైన ప్యాసులు యివ్వబడతాయి. స్త్రీలకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయబడతాయి. ప్యాసులను ఆయా ప్రాంతాలలోనివారు తమ మండల కాంగ్రెసు కమిటీల నుంచి, ఇతర గ్రామాల వారు సిటీ కాంగ్రెసు కమిటీ కార్యాలయం నుంచి పొందవచ్చును.

ట్రాఫిక్ ఏర్పాట్లు

ఉప ప్రధాని రాక సందర్భంగా 10వ తేదీన ఈ క్రింది విధంగా ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు: గాంధి కొండ వద్ద ఆహ్వానితులు అరగంటముందుగా వచ్చి పైకి వెళ్లిన తర్వాత తమ కార్లను కొండ ప్రక్కన గల సందులో పార్కు చేయించాలి. ఉప ప్రధాని ఇంక 15 నిముషాలలో వస్తారనగా కొండ పైకి ఇతర మైన కార్లను వెళ్లనివ్వరు.

బహిరంగసభవద్దనూడా గేట్లువుంచాలు ప్యాసులు వున్న ఆహ్వానితులు దక్షిణద్వారం గుండా లోపలికి వెళ్లాలి. ఇతరులు తూర్పున వున్న ప్రధాన ద్వారంగుండా వెళ్లాలి. స్త్రీలు ఉత్తర వైపు ద్వారం గుండా వెళ్లాలి. పాత మునిసిపల్ కార్యాలయం రోడ్డు వైపున్న గ్రాఫికు భవనాన్నుండి ఖాళీచేయబడుతుంది. ఆహ్వానితులు పులిపాటి నారాయణ కూడలి వద్ద కారులు దిగి నడచి వెళ్లాలి. స్త్రీలువున్న కార్లనుమాత్రం పార్కు రోడ్డుమీ పోలీసు స్టేషను వరకు రానిస్తారు

సాంతకోత్సవానికి అంతరాయం

వరం ఫలితంగా

విశాఖపట్నం, డిసెంబర్ 9—వర్షపు జల్లులుపడిన కారణంగా ఆంధ్ర విశ్వ విద్యాలయం స్కిల్ జాబ్లీ అడిటోరియం లోపల పోడియంలో విశ్వవిద్యాలయం 41వ స్నాతకోత్సవం ఆడిటోరియంలో జరగలేదు. దానిలో డిగ్రీలు, డిప్లమాలు తీసుకోడానికి వచ్చిన దాదాపు 2000 మంది అధ్యర్థుల విరుత్సాహానికి లోనవని వచ్చింది.

తరువాత న్యాయ కళాశాల భవనంలో కొద్దిమందితో స్నాతకోత్సవం జరిగింది.

ఈ సభలో పి. హెచ్. డి. ఎం. డి., ఎం. ఎస్. డిగ్రీలను స్వర్ణ పతకాలను, ప్రథమ బహుమతులను మాత్రం ప్రదానం చేశారు.

ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి గౌరవ డి. లిట్ ను ప్రదానం ఇచ్చారు. ప్రొఫెసర్ సి. ఆర్. రావు ప్రొఫెసర్ సి. రామలింగస్వామి గార్లకు గౌరవ డి. ఎస్‌సి. డిగ్రీలను ప్రదానం చేశారు. మిగిలిన వారికి రేపు రిజిస్ట్రార్ కార్యాలయంలోనే పట్టాలను ఇస్తారు. (స్వ.వి.)

—:o:—

7 గురి మృతి

మద్రాసు, డిసెంబరు 9—మద్రాసు రాష్ట్రంలోని కోస్తా జిల్లాల్లో పెను తుఫాను విల్లు ఏడుగురు మరణించారు. 15 వేల మంది నిరాశ్రయులయ్యారు.

రైలు కట్టలకు పెకు చేట్లు గండ్లుపడి నందువల్ల మీటర్‌గేజ్ మార్గాలపై రైళ్ళు రాకపోకలకు అంతరాయం కలిగింది.

రాజర్షి భీష్మపితామహుడు

రాజాజి 90వ జన్మదినోత్సవ సందర్భంగా విజయవాడ సభలో పలువురి ప్రశంస

విజయవాడ, డిసెంబరు 9—"దివ్యపురుషులు, మహా మేధావులు, రాజనీతి ధురంధరులు పరిపాలనా దక్షులు, మహా రచయితలు, మహా వక్తలు ప్రపంచంలో అనేకులు పుట్టుతుంటారు. గాని ఇన్నిమహా సద్గుణాలు కలవ్యక్తి చాలా అరుదు. కావి శ్రీరాజాజీ ఇవన్నీ మూర్తీభవించిన మహావ్యక్తి. ఆయన రాజర్షి. ఆయన ఈనాడు చెప్పింది, రేపు దేశం అంగీకరిస్తుంది" అని ఈ రోజు సాయంత్రం ఇక్కడ రామమోహన గ్రంథాలయంలో రాజాజీ 90 వ జన్మదినోత్సవ సభలో పలువురు ప్రశంసించారు.

శ్రీ పాటిబండ్ల అప్పారావు పంతులు అధ్యక్షతన జరిగిన ఈ జయంతి సభ వేద ప్రవచనంతో ప్రారంభమయింది. రాజాజీ చిత్రపటానికి పూజా పుష్పాలు సమర్పించారు. కువారి పురాణం శ్రీపతి 'వందేమాతరం' గీతం 'జన గణ మన గేయం' ఆలాపించింది. సీటి స్వతంత్ర పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఆర్. కె. ఆర్య స్వాగతం పలికారు.

సభాధ్యక్షులు శ్రీ పాటిబండ్ల అప్పారావు ప్రసంగిస్తూ, శ్రీ రాజాజి గంభీరమైన వ్యక్తి అన్నారు. ఆయన ఆవేశాన్ని ఎప్పుడూ వెళ్లబుచ్చేవారుకారు. ఆ ఆవేశ తీవ్రత అంతా ఆయన కార్య నిర్వహణలో ప్రదర్శిస్తారు అన్నారు. అలుపెరుగని మహనీయుని నారు కత్వం ఈనాడు దేశానికి ఎంతైనా అవసరం. ఆయన ఇంకా పది కాలాలపాటు జీవించి దేశాన్ని మార్గదర్శకంగా నడపగలగాలని పరమేశ్వరుని ప్రార్థించారు.

అఖిలభారత స్వతంత్ర పార్టీ అసిస్టెంటు కార్యదర్శి ప్రసంగిస్తూ శ్రీ రాజాజి భారతదేశ భీష్మ పితామహులు అన్నారు. ఆయన్ను గురించి ఎంత సదభిప్రాయం వుందో భారత దేశంలో అంత దురభిప్రాయం కూడా వుంది అన్నారు. తన అంతరాత్మ ప్రబోధించిన సత్యాన్ని ఎంత విముఖ వున్నా జంకక బహిరంగంగా చాటగలధిశాలి అన్నారు. గాంధిజి, రాజేంద్ర ప్రసాద్, బ్రిటిష్ రాజకీయవేత్తలు కూడా ఆయనతో వాదించడానికి వెరిచేవారని, ఆయన నలుపును తెలుపుగా బుజువు చేయగలరు అని చమత్కరించేవారన్నారు. అయితే ఆయన ఎప్పుడూ దేశ క్షేమానికి వ్యతిరేకంగా వ్యవహరించలేదని, ఎప్పుడు ఏది దేశానికి హితమైతే దాన్ని ప్రచారం చేసే వారన్నారు. స్వాతంత్ర్యం అవతరించిన తరువాత అన్ని రంగాలలో పతనం ప్రారంభమయిన తరువాత స్వతంత్ర ఉద్యమం ప్రారంభించారు. దానికి తార్కాణమే స్వతంత్ర పార్టీ. అది వారి నిర్మాణాత్మక కృషి. వారు ఎప్పుడు ఎక్కువ తప్పు చేయలేదు అన్నారు.

శ్రీ శాయోబిరావు ప్రసంగిస్తూ ఆయన వంటి పరిపాలనా దక్షుని తాము చూడలేదన్నారు. బ్రిటిషు అధికారులను కూడా తన అదుపులో పెట్టుకొని పరిపాలన సాగించిన మహా మనిషి శ్రీ రాజాజి అన్నారు. హైదరాబాదు స్వతంత్ర భారతంలో కలవకపోతే లేనప్పుడు పర్యాటక పోలీసు చర్యగా పరిణమించి ప్రతిఘాతకం అన్నారు. అనుభవించే వారు కష్టపడి చెల్లించాలి అని అనుమానం వస్తు ప్రవేశపెట్టారు ప్రజ్ఞాశాలి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ గోపాలచార్లు ప్రసంగిస్తూ, ఆయన జన్మ దినం చేసుకుంటున్నందుకు ఆయన అడుగుజాడల్లో పురోగమించటం మన విధి అన్నారు. ప్రజలంతా ఆయన వెనకాలవున్నారు అని మనం నమ్మకం కలిగిస్తే ఆయన ఇంకా ఎంతోకాలం మన మధ్య సజీవులై వుండగలరు అన్నారు. గాంధిజి అనంతరం దేశం అంతా అంధకారం వ్యాపించి వున్న సమయంలో గాంధి ఉద్యమం ప్రజల స్వాతంత్ర ఉద్యమం ప్రారంభించిన ఆశాజ్యోతి శ్రీ రాజాజి అన్నారు. స్వరాజ్యం ఘరాజ్యం అంటే రామరాజ్యం కావాలని ఆ గాంధిగారు అంటే పండిత నెహ్రూ సామ్యవాదం ప్రవేశపెట్టారు. దిన్ని మూడు ముక్కలలో ప్రజల భాషలో అతి చాకచక్యంగా చిత్రించిన వ్యక్తి రాజాజి అన్నారు. సామ్యవాదం మిధ్య అని అది పర్మిట్, కోటా రైసెన్సు రాజ అని నిర్వచించారు అన్నారు. ప్రదాశిక, సామ్యవాదమే నేటి భారత దేశ దుస్థితికి కారణం అని ఏనాడో రాజాజి చెప్పగా ఇప్పుడు చాలా మంది గ్రహింపగల్గుతున్నారు అన్నారు. ప్రజాస్వామ్యం సర్వనాశనం అవుతున్న ప్రమాద పరిస్థితులలో తన 83వ ఏట స్వతంత్ర పార్టీ స్థాపించి ప్రజలను ప్రజాస్వామ్య మార్గాన నడిపిస్తున్న మహానాయకుడు శ్రీ రాజాజి అన్నారు. లేకపోతే దేశం నియంత్రత్వ శక్తులకు ఆహుతి అయిపోయేది అన్నారు. మొన్న నంబరు 26 న ఢిల్లీలో జరిగిన స్వతంత్ర పార్టీ జనరల్ కౌన్సిలు సమావేశంలో 40 నిమిషాలు గంభీరంగా ప్రసంగించి చివరకు స్వతంత్రపార్టి ద్వైపక్షీతి కల పార్టి అని సభ్యులెవ్వరు మరచి పోగూడదు అని హెచ్చరించారు అన్నారు. ద్వైపక్షీతి వున్నవాడు తప్పు చేయలేడు అని ఆయన స్పష్టం చేశారు అన్నారు. అందువల్ల స్వతంత్ర పార్టి కార్యకర్తలందరు ద్వైపక్షత్వశక్తితో సత్యధర్మం ఆచరణలో ప్రజా స్వామ్యాన్ని రామరాజ్యం చేయాలి అని శ్రీ అచ్చన్న ప్రబోధించారు.

శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య ప్రసంగిస్తూ 30 సంవత్సరాలపై కాలం హిందీ ఉద్యమంలో శ్రీ రాజాజితో కల అనుభవాలను వివరించారు. దక్షిణాదిన హిందీ ఉద్యమం నిర్వహించిన వ్యక్తి శ్రీ రాజాజి అన్నారు. గవర్నరు జనరల్‌గా, గవర్నరుగా, ముఖ్యమంత్రిగా ఆయన హిందిని నిర్బంధ విద్యగా ప్రతి పాఠశాలలోను ప్రవేశపెట్టడానికి దోహదం చేశారు అన్నాడు. నిష్కల్మషమైన వ్యక్తి అతి విరాడం బరుడు అని వివరించి గవర్నరు జనరల్‌గా ఆయన గదిలో తగినన్ని కుర్చీలు లేక వచ్చిన వారితో నిల్చొని మాట్లాడేవారన్నారు. ముఖ్య మంత్రిగా ఆయన గుడ్డలు ఆయనే వుతుక్కొనే వారన్నారు. ఆయన భోజన గది నిద్రపోయే గది అతిథులతో మాట్లాడే గది అన్ని ఒకటే అన్నారు. ఇదంతా అతి చిత్రంగా వుంటుందన్నారు.

తరువాత శ్రీ పండిత గొర్రెపాటి వెంటక సుబ్బయ్య ప్రసంగిస్తూ స్వతంత్రం రాక ముందు దేశంలో భీష్మపితామహుడు దాదా భాయ్‌నౌరోజి అని స్వతంత్రం వచ్చిన తరువాత దేశ భీష్మ పితామహుడు రాజాజి అన్నారు. దేశం నైతికంగా పతనం అవుతున్నందుకు శ్రీ రాజాజీ మహా కేవలజి నైతిక పునర్నిర్మాణానికై ఆధ్యాత్మిక పునాదుల మీద సంఘం నిర్మించాలని ఈ స్వతంత్ర ఉద్యమం ప్రారంభించారని స్పష్టం చేశారు.

అనంతరం రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ ఎం. రామమూర్తి, పసుపులేటి కోటేశ్వరరావు, జి. హనుమంతరావు ఎస్. వీరాచారి, కె. రోశయ్య కె. ధర్మరాజు ప్రసంగించారు.

శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి వందన సమర్పణ చేశారు.

సంపన్న వర్గాలు సహకరిస్తే ఆర్థికస్థితి మెరుగుకాగలదు

జైపూర్ సభలో శ్రీ అశోక్ మెహతా ఉద్ఘాటన

జైపూర్, డిసెంబర్ 9: గత రెండు మూడు సంవత్సరాలలోను అనావృష్టి తుఫానుల మూలంగా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినటం పెరగవలసిన తలసరి ఆదాయం 6.5 శాతం తగ్గిపోవటం జరిగిందని, దిని ఫలితంగా అభివృద్ధి కృషికి వనరులు సమీకరించుకొనే స్థితి కూడా దేశంలో తగ్గిపోయిందని కేంద్ర పెట్రోలియం, రసాయనాలు, సాంఘిక సంక్షేమ విషయాల మంత్రి శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ పేర్కొన్నారు.

పునర్వ్యవస్థీకృతమైన షెడ్యూల్డు జాతుల సభా సందర్శి, షెడ్యూల్డు కులాల సంక్షేమ సందర్శి ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా శ్రీ మెహతా, అయితే నిస్పృహ చెందటానికి ఏమీ అవసరం లేదని ధైర్యం చెప్పారు. జాతి జీవనంలో క్రిందు నిమ్నులు సంభవించటం సహజమే. దేశ సమస్యలను పరస్పర అవగాహన సహకారాలతో పరిష్కరించటం సాధ్యం అవుతుంది అన్నారు శ్రీ మెహతా.

భారత్ ఎంత సువిశాలమైన దేశం. పేదరికం ఎక్కువగా వున్నది. చాలా అత్యవసరపు ప్రాజెక్టులు నిర్మించుటకయినా ఎంత పెద్ద మొత్తంలో ధనం అవసరం అవుతుంది ఉదాహరణకు యిప్పటికే అక్షరాలా బావులు త్రవ్వటం జరిగినా, దేశంలో పంచనీటి ఇబ్బంది నిర్మూలించాలంటే, యింకా 800 కోట్లు ఖర్చు చేయాల్సి వుంటుందని లెక్కలు. అంత పెద్దమొత్తం సమకూర్చుకొనాలంటే చాలా సంవత్సరాలు సమయం కావాలి అని ఆయన ప్రశ్నించారు.

పశ్చిమ బెంగాల్‌లో

ఐక్య సంఘటన పక్షాలచే శాసన ధిక్కారోద్యమం

డిసెంబరు 18 నుంచి ఆరంభం కాగలదని సుబోధ్ బెనర్జీ వెలడి

న్యూఢిల్లీ, డిసెంబరు 9:

పశ్చిమ బెంగాల్‌లో గవర్నరు ఐక్య సంఘం ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసినందుకు, ఘోష్ మంత్రివర్గమును నిర్వరచినందుకు నిరసనగా ఐక్య సంఘటన నాయకులు ఈ నెల 18 నుంచి శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభించ గలవని బర్తరఫ్ అయిన మంత్రివర్గంలో కార్మికమంత్రి శ్రీ సుబోధ్ బెనర్జి నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

గవర్నరు ధర్మపరమైన రాజీనామాలు, డి. పి. ఘోష్ మంత్రివర్గమును కూల్చివేయటం, ఐక్య సంఘటన కార్యకర్తలపై పోలీసులు మితిమీరిన చర్యలను అవలంబించటం జరిగేవరకయినా ఈ ఉద్యమం కొనసాగుతుంది అయిన పేర్కొన్నారు. పదంటీరులను నమోదు చేసుకోటం ఐక్యసంఘటన ఇదివరకే ఆరంభించిందనీ ఉద్యమం నడపటానికి పటిష్ఠమైన ఏర్పాటు చేయటం కూడా ఆరంభించిందనీ 30 వేల మంది వలంటీరులను నమోదు చేసుకోవాలని లక్ష్యం అని పశ్చిమ బెంగాలి మాజీ కార్మిక మంత్రి శ్రీ సుబోధ్ బెనర్జీ తెలియజేశారు. శాసనాలను ఉల్లంఘించి అరెస్టు కావటానికి వలంటీరులు స్వయంగా ముందుకు రావటంతో ఉద్యమం ప్రారంభం అవుతుంది. (అది ఏ శాసనాలో అయిన స్పష్టంగా చెప్పలేదు) కొంతకాలం అయింతర్వాత రైతులు భూమిశిస్తు ప్రభుత్వ బకాయిలు చెల్లించటానికి నిరాకరించటం రూపంలో ఈ శాసనోల్లంఘనోద్యమం సాగుతుందని ఆయన పేర్కొన్నారు.

డిసెంబరు 18వ తేదినే ఈ ఉద్యమంలో ఆరంభానికి నిర్ణయించటానికి హేతువు ఏదీ లేదని ఆయన అన్నారు. అయితే తరువాత 15 రోజులలో రాష్ట్రంలో పంటల కోతలు పూర్తి అయి రైతులమంచి అధిక సంఖ్యలో వలంటీర్లను నమోదు చేసుకోటానికి వీలవుతుందని ఆయన తెలియచేశారు.

పెద్ద కోటేదార్లు తప్ప అన్నివర్గాల రైతులు ఉద్యమంలో పాల్గొంటారని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఘోష్ మంత్రివర్గం ఏర్పడిన తరవాత, పోలీసు మితిమీరిన చర్యల గురించి శ్రీ అజయ ముఖర్జి ఇటీవల ప్రధాన మంత్రికి వ్రాశారని ఆయన చెప్పారు

ఇంగ్లండ్ వ్యతిరేక పదర్శనలు

మహాబాద్‌లో లాటీచార్జి: ఇద్దరు విద్యార్థులకు గాయాలు

అలహాబాద్, డిసెంబర్ 9: పురుషోత్తమదాస్ టండన్ పార్కు వద్ద నేడు ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శకులపై పోలీసులు ఇక్కడ లాటీ ఛార్జి జరిపారు.

ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. విద్యుచ్ఛక్తి సబ్ స్టేషనుకు, రెండు పోస్టు ఆఫీసులకు విద్యార్థులు నిప్పు పెట్టటకు ప్రయత్నించినప్పుడు ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శనలు హింసాత్మకమైనవి.

మధ్యాహ్నం టండన్‌పార్కు వద్ద విద్యార్థులు పూరేగింపుపై పోలీసు లాటీ ఛార్జి జరపడంతో విద్యార్థులు దవుర్జన్య కాండకు దిగారు. ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. ఒక విద్యార్థిని అరెస్టు చేశారు.

రాష్ట్రపతి భవన్ పోలీసు (పి. ఎ. సి.) శకటంపై విద్యార్థులు రాళ్లు రువ్వటం సాగించినప్పుడు కల్లోలం ఆరంభమయింది.

అఖిల భారత సంగీత పోటీలు జరుగుతూ వుండగా ప్రయాగ సంగీత సమితి ఆవరణలో ఒక వందిరికి నిప్పంటించ బడింది.

** ఆకాశవాణి **

[తెలుగు వార్తలు ఉ॥ 7: మ॥ 1 50: సా 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1 30: సా॥ 6: రా॥9]

సోమవారం డిశంబర్ 11

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ: 6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 నాట్య గీతి 7.15 నాటకబర్తీ తరంగములు 7.40 శాస్త్రీయ సంగీత 8.30 వి. రామలక్ష్మి: గాత్రం.

మ: 11.45 ఉన్నత పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వి. రామలక్ష్మి: గాత్రం 1.40 చిత్రగీతము 2.00 వాద్య సంగీతం 2.10 ఉన్నత పాఠశాలలకు

సా: 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత జాబిల్లి 5.50 పద్యపఠనము 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయ సమస్యలు 7.15 మహిళల స్త్రీలకు చిత్ర పఠనము 7.30 వినాయక తరంగిణి 7.45 చిత్రగీతము 8.00 విశ్వవిద్యాలయాలకు 8.45 లలిత సంగీతం 9.30 జానపద గీతాలు 9.45 రసమయి 10.00 వాసు దేవాచార్య కృతులు 10.40 జనగణమన.

హైదరాబాద్ - బి

మ: 2.00 క్లిష్టపాస్టర్‌భాగం—సారంగి 2.20 సుగం సంగీత 2.30 స్త్రీలకు

రా: 8.00 కన్నడములో కార్యక్రమము 8.30 చిత్రగీతాలు 9.00 సంగీత శిక్షణ 9.30 ఉర్దూలో కార్యక్రమము 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ: 6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 బజారు ధరలు 7.15 హైదరాబాద్ వార్తలు 7.30 సంస్కృత పాటము 7.45 సంగీత శిక్షణ 8.30 హైదరాబాద్ వార్తలు.

మ: 11.45 ఉన్నతపాఠశాలకు 2.30 కార్మికుల కార్యక్రమము 1.00 చిత్రతరంగిణి 2.05 వాద్య సంగీతం 2.10 ఉన్నత పాఠశాలకు.

సా: 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.15 వాద్య బృందము 6.25 ప్రకటనలు 6.30 [illegible] 7.15 తెలుగుబాట 7.30 [illegible] 7.45 లలిత సంగీతం 8.00 విశ్వవిద్యాలయాలకు 8.45 గజమధ 9.30 ఆంధ్ర ప్రదేశ్ జానపద గేయాలు 9.45 రసమయి 10.00 భక్తిరంజని 10.35 జనగణమన.

మద్రాసు - ఎ

(416.7 మీటర్లు)

ఉ: 6.00 వందేమాతరం 6.45 మన్నై [illegible] 7.30 గ్రామం 8.45 చిత్రగానం 15 సంగీత మంజరి 10.00 సమస్యలు.

మ: 11.30 ప్రాంతీయ సెలుదిగలి 12.00 కార్మికుల కార్యక్రమము 1.00 స్త్రీల కార్యక్రమము 1.30 చిత్రగానం

సా: 5.30 [illegible] 5.40 [illegible] 6.15 వాణిజ్య వార్తలు 6.30 [illegible] 6.45 చిత్రగానం 8.15 [illegible] 8.45 సంస్కృత కార్యక్రమము 9.30 గాంధిజి ఆత్మకథ [illegible] 9.45 [illegible] 10.00 [illegible] 11.00 సినిమాలిక 11.15 [illegible] 12.00 జనగణమన.



బ్రూక్ బాండ్
బాన్
ఇన్‌స్టెన్ట్ కాఫీ
"ఎప్పుడూ అప్పటికప్పుడు వచ్చే మనోహరమైన సువాసనతో కూడినట్టిది!"





మమ...
ఆ కమ్మదనం! ఆ సువాసన!
అది ఖచ్చితంగా బాన్
అయి వుంటుంది!

ఒక బాన్ టిన్ను కొనండి. దానిలో అసలైన కాఫీ తృప్తిగుంది. వేడినీరు చేర్చిన వెంటనే బాన్‌లోని 'కమ్మని' సువాసన వెదజల్లే అసలైన కాఫీ వెలువడుతుంది. జ్ఞాపక ముంచుకోండి—బాన్ నూటికి నూరుపాళ్ల కాఫీ. బాన్ ఎన్నికచేయబడిన మంచి కాఫీ గింజలతో తయారు చేయబడినట్టిది. దానిలోని కమ్మదనము, సువాసన, కొత్తదనము పోకుండా గాలి చొరని సీలువేయబడిన టిన్నులలో మీకు వస్తుంది. కమ్మదనము, సువాసన, నాణ్యత ఉన్నట్టిది బాన్ ఇన్‌స్టెన్ట్ కాఫీ. ఈ రోజు కొని చూడండి. దానికి అదే సాటి; ఎందువల్లనంటే "ఎప్పుడూ అప్పటికప్పుడు వచ్చే ఆహ్లాదకరమైన సువాసనతో కూడినట్టిది"

దానిని తయారుచేయటం చాలా తేలిక!
మీరు చేయవలసినదల్లా ఒక టీ స్పూను బాన్‌కు వేడినీరు చేర్చటమే వెంటనే కమ్మని సువాసన వెదజల్లే అసలైన కాఫీ తయారవుతుంది. ఎన్ని కప్పులు కావాలన్నా తయారుచేసుకోవచ్చు—బాన్ అసలైన కాఫీ!

16FD-18 TEL

విశ్వవిద్యాలయాలు: గిరి హితవు

1 వ పేజీ తరువాయి

చేయాలి. వీరు చేయవలసిన రెండవదని చేస్తూ ఆర్థికంగా పునరుజ్జీవింపజేసి, సంపదను సమానంగా పంపిణీ అయ్యేటట్లు చూడడం.

(ప జాస్వామ్యంలో విద్య యొక్క పాత్రను ప్రస్తావించి, శ్రీ గిరి ఇలా అన్నారు: ప్రజాస్వామ్యానికి క్రమ శిక్షణ, సాధన ముఖ్యం. విద్యార్థులలో ప్రవర్తనను, విజ్ఞానాలను పెంపొందించి, క్రమ శిక్షణద్వారా వ్యక్తిత్వాన్ని కలుగజేయడం మన విద్యాసంస్థల ప్రధానమైన లక్ష్యంకావాలి. విద్యా సంస్థలు సరిగా నిర్వహించబడే విధానంలో ప్రజలలోని వివిధవర్గాలవారు పాలుపంచుకు నేటట్లు చూడడం ఎక్కువ శ్రద్ధవహించాలి. ఏ సమస్యపైనయినా అభిప్రాయాలు వ్యక్తంచేసే ముందు. విశ్వవిద్యాలయాల నన్నిటినీ సమగ్రంగా దృష్టిలో పెట్టుకోవాలి. ఏదయినా చిమర్శ చేస్తే, అది నిర్మాణాత్మకంగా ఉండాలి.

కొన్ని విశ్వవిద్యాలయాలలో జరిగిన దురదృష్టకర సంఘటనలను ప్రస్తావించి, ఉపరాష్ట్రపతి ఇలా అన్నారు:

"బేరాలు సాగించే బజారుగా విశ్వ విద్యాలయాన్ని పరిగణించడం తప్పు. ఇతరుల ఖర్చుతో ఎవరికి వారు లాభాలు పొందాలని చూడడం కూడా తప్పే. స్వార్థప్రయోజనాల సాధనకు విద్యాలయాలను ఉపయోగించరాదు. ఇవి మన జ్ఞానార్జనకు ఆలయాలు. వీటిపట్ల తగిన గౌరవ మర్యాదలు ఉండాలి. ఇయటి రాజకీయ వర్గాలవల్ల గాని, అంతరంగిక శత్రుత్వాలవల్లగాని విశ్వ విద్యాలయాలను కలుషితం చేయరాదు.

"విశ్వవిద్యాలయాల జీవిత స్థాయిని పెంచే బాధ్యత విశ్వవిద్యాలయ అధికారులపైన, ఉపాధ్యాయులపైన, విద్యార్థులపైన ఉంది. ఆశించి వలకాన్నాలను వారివల్లను, వారి సమిష్టి కృషివలన మాత్రమే సాధించగలం. విశ్వ విద్యాలయాలు స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలుగా ఉండాలి. మొదటి నుంచీ నా భావం అదే. ఈ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడడానికి నిమ్మైన మార్గం ఏమంటే విశ్వవిద్యాలయాలలోగల లోపాలను వెంటనే నిర్మూలించడమే. దేశంలోని వాతావరణ సమాజ అవకాశాలను కలుగచేసి, సోషలిస్టు సమాజాన్ని నిర్మించడానికి భారతదేశం యింకా ఎంతో కృషి చేయవలసి ఉంది.

"రాజకీయ, సాంఘిక సమైక్యతతో స్వాతంత్ర్య సౌధాన్ని నిర్మిస్తే, దాని పునాదులు గట్టిగా ఉండగలవనీ, సమాజంలో తెచ్చే మార్పులు శాశ్వతంగా ఉండగలవనీ భారతదేశం విశ్వసిస్తోంది. అందువల్లనే తన సాంఘిక, ఆర్థిక పథకాలను ప్రజల సహకారంతోను, ముద్దలుతోను అమలుచేయాలని యీ దేశం నిర్ణయించుకొంది.

నిరుద్యోగ సమస్య

నేడు మన దేశం ఎదుర్కొంటున్న ఒక ప్రధాన సమస్య నిరుద్యోగం అంటూ శ్రీ గిరి ఇలా అన్నారు:

"కాయకష్టం యొక్క గౌరవాన్ని ప్రతివారు గుర్తించాలి. ఏ పనినీ తక్కువగా చూడకూడదు. పని గౌరవానికి అప్రతిష్ఠ అనే అపోహపై ఎలాంటి ఉద్యోగాన్నీ నిరాకరించకూడదు. ఎక్కువ మందికి ఉద్యోగం చూపాలంటే మధ్యరకం పరిశ్రమలను, లఘు పరిశ్రమలను దేశ వ్యాప్తంగా ఎక్కువగా వెలకొల్పవలసి ఉంది. విశ్వవిద్యాలయాల నుంచి కొత్తగా వచ్చే సైన్సు పట్టభద్రులు తామ, ఒక సహకార పరిశోధనా సంఘంగా ఏర్పడి తమ శాస్త్ర విజ్ఞానం లఘు పరిశ్రమలకు, గృహపరిశ్రమలకు ఉపకరించేటట్లు చూడాలి.

"వ్యవసాయ పారిశ్రామిక కలనేలను ఏర్పాటుచేసి, అక్కడి నిరుద్యోగులకు జాతీయ నిర్మాణ కార్యక్రమాలలో శిక్షణ ఇవ్వాలి.

"మన యువపట్టభద్రులు ఆత్మసంయమనాన్ని అభివృద్ధి చేసికొని, అభివృద్ధి కార్యక్రమాలకు వాటికి అవసరమైన ప్రజాశక్తికి సమన్వయముగా వ్యవహరించాలి. ఎంతో అభ్యుదయ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ యీ విషయంలో మార్గదర్శకం కాగలదనే నా విశ్వాసం. పారిశ్రామిక వ్యవసాయ రంగాలలో పైలట్ పథకాలను అమలు చేయడానికి విశ్వవిద్యాలయాలూ, పారిశ్రామికుల ఉత్సాహంతో ప్రైవేటు సంఘసేవాపరాయణుల సమన్వయం ఏర్పడడంలో యీ రాష్ట్రం జయప్రదం కాగలదనే భావిస్తున్నాను.

"మత కుల ప్రాంతీయతత్వాలపై ప్రజలు తమ్ములడుకొనడం దురదృష్టకరం అంటూ ఉపరాష్ట్రపతి తమ ప్రసంగాన్ని ముగించారు:

"జీవితంలో విజయాన్ని సాధించడానికి అవసరమైన సమానం, ఆత్మసంయమనం, నిజాయితీ, నీతి, పరిశ్రమ, పట్టుదలలలో మన ఆశలను, ఉత్సాహాన్ని పెంపొందిస్తూన్నాని, వీటన్నిని మనస్వయం కలిగివుండాలి. మీరు నిరాశావాదులు కాకండి. మీరు ఆశావాదులైతే, ఎలాంటి చిక్కులు అయినా మీరు అధిగమించగలరు. స్వేచ్ఛను తైపెట్టుగాను, స్వాతంత్ర్యాన్ని పొరుగువారి పాలుచేయగాను పొరపడుతుంటే కండి. మనలో కలలేంది నిశ్చయం, నిర్ణయత్వం. కొన్ని ఆదర్శాలకు, సూత్రాలకు నిలబడగలిగే ధైర్యం. మీరు మీకు మాత్రమే భవిష్యత్తును రూపొందించుకోవడంకాదు — ప్రపంచంలో జరగబోయేదానికి నిర్ణయకారణమైన స్థానాన్ని కలుగజేసే కృషిలో కూడా మీ కర్తవ్యాన్ని మీరు గుర్తించాలని గుర్తుంచుకోండి.

శ్రీనివాసఅయ్యంగార్ ప్రసంగం

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ స్వాగత సమితి సమర్పిస్తూ, ఇలా చెప్పారు: "[illegible]

మెల్‌బోర్న్ క్రికెట్

భారత్‌చే 4 కి 165 పరుగులు

మెల్‌బోర్న్, డిసెంబరు 9 : ఇక్కడ విక్టోరియా భారత్ జట్లమధ్య జరుగుతున్న క్రికెట్‌పోటీలో నేడు రెండవరోజున ఆటముగిసే సమయానికి భారతజట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లనష్టానికి 165 పరుగులు చేసింది. ఇంజనీర్ 25 పరుగులుచేసి ఔటయ్యాడు. అంతకు ముందు విక్టోరియాజట్టు 8 వికెట్ల నష్టానికి 520 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్స్‌లో డిక్లేర్ అయినట్టు ప్రకటించింది. లంచ్ వేళకు విక్టోరియాజట్టు స్కోరు 6కి 426. నేడు కూడా భారత్‌జట్టు ఫీల్డింగ్‌లో లోపాలు కనపడ్డాయి.

అనాథ శరణాలయంగా మారగల లోక్‌సభ

న్యూఢిల్లీ, డిసెంబరు 8 : [illegible] శేషులైన తాయకుల సతీమణులను, పిల్లలను ఎన్నికలలో నిలబెట్టే కాంగ్రెస్ పార్టీ ఆలస్యటుపడక త్వరలో పార్లమెంటు ఒక అనాథశరణాలయంగా మారిపోతుందని నేడు లోకసభలో శ్రీ జె. బి. కృపలానీ అన్నారు.

శాసనసభ్యుల పెన్షన్ బిల్లుపై ప్రయివేటు సభ్యుడు ప్రతిపాదించిన బిల్లుపై శ్రీ కృపలానీ మాట్లాడుతూ చనిపోయిన గొప్పవారుకాని భార్యను గాని, కొడుకునుగాని కాంగ్రెస్ టికెట్ ఎన్నికలలో నిలబెట్టటం, ఆ అభ్యర్థి గెలుపొందటం జరుగుతుందనీ, యిట్లా అయితే కొంతకాలానికి కేవలం వర్గీయుల తాయకుల భార్యలు, పిల్లలు మాత్రమే లోకసభలో కూర్చుంటారనీ అభిప్రాయ పడ్డారు.

"అప్పుడు యీ సభ అనాథశరణాలయంగా మారిపోతుంది" అని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అధ్యక్షుడు సభవారు గొల్పిన వచ్చారు. (యు. ఎస్. ఐ)

పర్వతశిఖరంతో విమానం ఢీ: 65 మంది మృతి

పెరు, డిశంబరు 9 :

లిమాకు ఈశాన్యంగా పర్వతాల ప్రక్కగా ఎ. డి. సి. 4 విమానం నిన్న కూలిపోయింది. విమానంలోగల 65 మంది మరణించివుంటారని తొలివార్తలు తెలియచేస్తున్నాయి

లయానికి వర్తమాన సంవత్సరం చాలా గడ్డు కాలం. ఈ సంస్థకు యిస్తున్న సాలీనా గ్రాంటును రు. 15 లక్షలనుంచి నాలుగవ ప్రణాళిక కాలంలో కనీసం రు. 35 లక్షలకు పెంచగలరని భావించాము. కాని పాత గ్రాంటు రు. 15 లక్షలపైన పదిశాతం కోత వచ్చింది. అదనపు గ్రాంటులో ఏభై శాతం—రు.8.38 లక్షలు మాత్రం లభించింది.

బేసిక్ సైన్సులలో పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కూల్

"ఆంధ్రా మెడికల్ కాలేజీలో బేసిక్ సైన్సులలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ స్కూల్‌ను నెలకొల్పడంలో సహకారం చేయవలసిందిగా యు. జి. సి. కి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కనీసం పక్కే విద్యాసంవత్సరంనుంచి అయినా యీ బేసిక్ మెడికల్ సైన్సెస్ స్కూల్ ప్రారంభం కావాలని ఆశిస్తున్నాను.

"గుంటూరులో పక్కే ఏడాది నుంచి ఎసిడిటా సాంస్కృతికత్వ శాస్త్రవిభాగాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ఆస్టియాలజీలోకు సంబంధించి యీ విభాగం పరిశోధనలను సాగిస్తుంది.

"జర్మన్, రష్యన్ మున్నగు భాషలలో డిప్లొమా కోర్సులను ప్రారంభించే ఆలోచనలు కూడా ఉన్నాయి.

మాడిఫైడ్ రెగ్యులేషన్స్

ఎగ్జామినర్లలో మార్పులపై రెగ్యులేషన్స్‌ను ప్రవేశపెట్టడాన్ని ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు: "విద్యార్థులలో కొందరు యీ పద్ధతిపై అపోహపడ్డారు. పరీక్షా పద్ధతులను మార్చడంవల్ల విద్యార్థులు దెబ్బతినకుండా తగుచర్యలు తీసికొనడం జరిగింది. విద్యావిధానాన్ని అధునాతనం చేయాలన్న ఒత్తిడి ఉంది. విశ్వవిద్యాలయాలను పరిణామాత్మక దృక్పథంలో పరిశీలించవలసిందిగా విద్యార్థులను, అధ్యాపకులను, ప్రజలను కోరుతున్నాను. కళాశాలల విశ్వవిద్యాలయ ప్రాంగణాలను రణరంగాలుగా తయారు చేయకూడదు.

"ప్రస్తుత హయ్యర్ సెకండరీ, పి.యు.సి కోర్సులన్నవే, 1969 నుంచి రెండేళ్ల ఇంటర్మీడియేట్‌కోర్సు ప్రారంభం అవుతుంది. ఇంటర్వల్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య సుమారు 50 శాతం హెచ్చుతుంది. కళాశాలలలోను, విశ్వవిద్యాలయాలలోను ప్రాంతీయ భాషను దశలవారీగా బోధనాభాషచేసే పథకం కూడా ఉంది. ఈ సంస్కరణలను పరిపక్వం అవటం చేసికోవలసి ఉంది.

ఉపరాష్ట్రపతి ఉపన్యాసం

ఉపరాష్ట్రపతి డాక్టర్ వి. వి. గిరి తమ స్వహస్తోపన్యాసంలో విశాఖపట్టణం ప్రాంతాలలో తమకుగల సంబంధాన్ని వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం కార్యకలాపాలను, అభివృద్ధిని శ్లాఘించారు. అయితే గతంలో సాధించిన ఫలితాలతో విశ్వవిద్యాలయం సంతృప్తి చెంది, పూర్వకోరదన్నారు.

విశ్వవిద్యాలయ విధులను వివరించేందుకు కోఠారి కమిషన్ నివేదికలోని పెక్కు భాగాలను శ్రీ గిరి ఉదహరిస్తూ, ఇలా అన్నారు: "డిగ్రీలు, డిప్లొమాలు ఉద్యోగసాధనకు పాసిపోర్టులుగాని, లేదా పరిధి విపర తగిలించుకునే బిరుదులుకాని కాదని సూతన పట్టభద్రులు గుర్తించాలి. మానవాళికి వీరు చేసేసేవలకు అంచి ప్రారంభం. విద్యయొక్క ప్రధాన లక్ష్యం విజ్ఞానాన్ని సాధించడమూ, స్వయంపూర్ణతనాన్ని సాధించడానికి ఆ విజ్ఞానాన్ని వినియోగించుకోవడమూ. అందువల్ల మానవాళి అభివృద్ధిలో విద్య అత్యంత ప్రముఖ స్థానాన్ని పొందుతోంది.

Printed and Published for Nagaswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S. Sambha Prasad, Phone : Vijayawada 5667, 5226.

అణ్వస్త్ర వినియోగం నిషేధంపై ఒప్పందం

సభ్యదేశాలకు సమితి సర్వప్రతినిధిసభ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 9 :

అన్నిరకాల అణ్వస్త్రాల వినియోగాన్ని నిషేధిస్తూ ఒక ఒప్పందానికి రావాలని ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ విజ్ఞప్తి చేసింది

మాస్కో నోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనపైన ఈ తీర్మానాన్ని సర్వప్రతినిధిసభ ఆమోదిస్తూ, అటువంటి ఒప్పందం పై సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ ప్రక్రియకై సుప్రతిష్ఠితం చేయడానికి ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నది.

అయితే ఈ ప్రపంచసంస్థలో ప్రాతినిధ్యం కలిగివున్న అణ్వస్త్ర దేశాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు అణ్వస్త్రాలపై ఆంక్షణ సాధ్యం కాని నిషేధం అవాస్తవికమని పేర్కొంటూ వోటింగ్‌లో పాల్గొనలేదు.

ఈ తీర్మానానికి అనుకూలంగా 77 వోట్లు వచ్చాయి. వ్యతిరేకంగా ఎవరూ వోటు చేయలేదు. 29 దేశాలు మాత్రం వోటింగ్‌లో పాల్గొనలేదు.

అణ్వస్త్రాల వినియోగంపై నిషేధం సమస్యను సమగ్రంగా పరిశీలించాలని ఈ తీర్మానం కోరుతున్నది.

18 రాష్ట్రాల నిరాయుధీకరణ సంఘంచే అంతర్జాతీయ మహాసభ దృష్టికి కావడం ద్వారానని, లేక ఆ యా దేశాల మధ్య ప్రత్యక్షంగా కాని ఒక ఒప్పందిక కుదుర్చుకోవాలని కూడా ఇది కోరుతున్నది. ఇందుకు నాందిగా గతంలో సర్వప్రతినిధిసభ ప్రధాన రాజకీయ సంఘానికి సోవియట్ యూనియన్ సమర్పించిన ముసాయిదా ఒప్పందాన్ని ఈ తీర్మానం సిఫార్సు చేసింది. ఈ ముసాయిదా ప్రకారం దీనిపై సంతకం చేసినవారు అణ్వస్త్రాల వినియోగంకాని, అణ్వస్త్రాల వినియోగానికి బెదిరించడంకాని, ఇతరులు అణ్వస్త్రాలు ఉపయోగించేటట్టు ప్రేరేపించడంకాని చేయబోవు. అయితే అణ్వస్త్రయుద్ధ నివారణకు వాంఛనీయ వ్యక్తం చేసినంతమాత్రాన సరిపోదని అమెరికా చేసిన ప్రకటన పెక్కు పక్షపాత దేశాల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నది.

సమితి రాజకీయ సంఘంలో అమెరికా ప్రతినిధి ఫిషర్ మాట్లాడుతూ, ఆత్మరక్షణార్థంకాని, ప్రతీకారంకోసంకాని అణ్వస్త్రాల వినియోగించేవాడన్న ఒప్పందం ప్రమాదకరమని, అవాస్తవికమని పేర్కొన్నారు. అయితే అటువంటి నిషేధం సాధారణ సూత్రాలను అమెరికా ప్రోత్సహించడం లేదనిగా యిన అన్నారు. ఈ సంఘంలో తీర్మానంపై వోటింగ్‌లో తమ దేశం పాల్గొనకపోవడానికి కారణాలను అయిన వివరిస్తూ 18 రాష్ట్రాల నిరాయుధీకరణ సంఘం రూపొందించే ఒప్పందం అనేకాశాలను గురించి పరిశీలించడానికి అమెరికా వ్యతిరేకించబోవన్నారు.

అయితే సమర్థవైన అంతర్జాతీయ పర్యవేక్షణ [illegible] సార్వత్రిక, సంపూర్ణ నిరాయుధీకరణ [illegible] తప్పనీ, అణ్వస్త్రాల వినియోగాన్ని నిషేధించరాదని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు అభిప్రాయపడుతున్నవి.

సమితి రాజకీయ సంఘంలో పై తీర్మానాన్ని చెకోస్లొవాకియా, ఇథియోపియా, ఇరాకు, మంగోలియా, నైజీరియా, రుమేనియా, సోవియట్ యూనియన్, సూడాన్, సమైక్య అరబ్ రిపబ్లికు, యుగోస్లావియాలు కలసి ప్రతిపాదించగా, దీనికి అనుకూలంగా 56 వోట్లు వచ్చాయి. వ్యతిరేకంగా ఎవరూ వోటుచెయలేదు. 33 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు. ఆ సమయంలో కొన్ని దేశాల ప్రతినిధులకుతమప్రభుత్వాలనుంచి ఉత్తర్వులు రానందున వోటింగ్‌లో పాల్గొనలేదు. రష్యా తీర్మానాన్ని బలపరుస్తున్నట్లు పాకిస్తాన్ ఇప్పుడు పేర్కొన్నది.

మొదటి నీగ్రో వ్యోమగామి దుర్మరణం

విమాన ప్రమాదంలో

కాలిఫోర్నియా, డిశంబరు 9 : అమెరికాలో మొదటి నీగ్రో వ్యోమగామి రాబర్ట్ లారెన్స్ నిన్న విమాన ప్రమాదంలో మరణించారు. ఆయన విమానం ఎఫ్ 104 రకపు వేలో కూలిపోయిందని వైమానికశాఖ ప్రకటించింది.

శ్రీ లారెన్స్ పెంటాగోన్‌లో మొదటి సారిగా వ్యోమగాముగా ఎన్నికైన వ్యక్తి. వైమానిక శాఖ నిర్వహించాల్సిన అంతరిక్షంలోకి పరిశోధనాలయాన్ని పంపే కార్యక్రమంలో శ్రీ లారెన్స్ పాల్గొనవలసి వున్నది. ఆయనకు భార్య, ఎనిమిది సంవత్సరాల కొడుకు వున్నారు.

విమానపు ప్రమాదం గురించి వైమానిక దళం వివరాలు యివ్వలేదు. శిక్షణా కార్యక్రమంలో యీ ప్రమాదం జరిగింది అని మాత్రమే పేర్కొన్నారు.

జమ్మివారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు
సలహాలు యిచ్చుటకు నెలవారీ మకాములు

స్థలము	తేదీ & వేళలు		అడ్రసు
చిత్తూరు	5	ఉ. 9 నుండి 11	వోరియంటల్ లాడ్జి, హైరోడ్
తిరుపతి	5	సా. 3 నుండి 5	హోటల్ భీమాస్, అనెక్సు, బోర్డింగ్ & లాడ్జింగ్, కాలేపేటి, తిరుపతి.
నెల్లూరు	6	ఉ. 9 నుండి 12	అజంతా హోటల్, ట్రంకు రోడ్.
చీరాల	13	—డిటో—	రాజమహల్‌లాడ్జి, రైల్వేస్టేషన్ దగ్గర.
గుంటూరు	14	—డిటో—	మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
తెనాలి	15	—డిటో—	కుందావరమెస్సర్ పత్రం.
రాజమండ్రి	16	ఉ. 9 నుండి 12 సా. 2 నుండి 4	మె. శశ్వరదాస్ & కంపెనీ, ఇస్టీస్‌పేట
విజయవాడ	17	ఉ. 9 నుండి 12 సా. 2 నుండి 4	మోడరన్‌కేస్, లాడ్జింగ్ సెక్షన్ గాంధీనగర్.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,
నెం. 1—8—[illegible]/18ఎ, [illegible],
స్వరాజ్ హోటల్ వెనుక మామీ రాబాద్ పి. ఓ.
హైదరాబాదు-20 (ఎ పి) ఫోన్ : 24061

దిగ్విజయంగా ప్రదర్శింపబడుచున్న
చూడాలి! అక్కను చూడాలి!!
4 వవారం
భద్రంగారావు సమర్పించు శ్రీదేవి కంబైన్స్
పెద్దక్కయ్య
దర్శకత్వం: బి.ఎ. సుబ్బారావు
సంగీతం: ఘంటసాల
నిర్మాత తోట సుబ్బారావు
జ్యోతి థియేటర్
JOTHEE

విశాఖ, విజయవాడ, రాజమండ్రి కాకినాడలలో అపరిశుభ్రత

—ఉపరాష్ట్రపతి విమర్శ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, డిసెంబరు 9 : ప్రజలకు సౌకర్యాలు కలుగజేయడంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పురపాలకసంఘ సభ్యులు, సాంఘిక సేవాసంస్థల కార్యకర్తలు ముందుకు రావాలని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పేర్కొన్నారు.

విశాఖపట్టణం పురపాలక సంఘం చేసిన వీర సన్మానానికి శ్రీ గిరి సమాధానం యిస్తూ, విశాఖపట్టణంలో ఆరోగ్య సౌకర్యాలు, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయనీ, ఇప్పటికన్న యీ పట్టణంలో పరిస్థితి 30 సంవత్సరాలనాటి మెరుగుగా ఉన్నదనీ చెప్పారు. విశాఖపట్టణం వైశాల్యంతోపాటు, ప్రధాన్యత కూడా పెరుగుతోంది కాని పౌరసౌకర్యాలు ఏమీ బాగులేవన్నారు.

రాజమండ్రి, విజయవాడ, కాకినాడ పట్టణాలను ప్రస్తావించి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమైన యీ మూడు పట్టణాలలోను పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయనీ, యీ పట్టణాలలో పౌరసౌకర్యాలను కలుగజేయలేకపోతున్నందుకు, పట్టణాలను అందంగా తీర్చిదిద్దలేక పోతున్నందుకు బాధ్యులయినవారు సిగ్గుపడాలనీ ఉపరాష్ట్రపతి అన్నారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ టి. ఎస్. ఎస్. రాజు సన్మానపత్రం చదివారు.

వేదపండితులు ఉపరాష్ట్రపతిని ఆశీర్వదించారు.

సముద్రంవల్ల యీ పట్టణానికి కోతకు గురి అవుతున్నదనీ, దీనిని అరికట్టి పట్టణాన్ని కాపాడేందుకు పురపాలక సంఘమూ, రాష్ట్ర ప్రభుత్వమూ కట్టదిట్టమైన చర్యలను తీసుకోలేకపోతున్నాయనీ, ఇందుకు కేంద్రం కూడా పూనుకోవాలనీ సన్మానపత్రంలో కోరారు.

ముఖ్యమంత్రి దక్షత: గిరి ప్రశంస

ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమర్థులనీ, విశాఖపట్టణాన్ని అందంగా తీర్చిదిద్దడంలోను, పరిశుభ్రతలోను అయిన తన శక్తి [illegible] ప్రదర్శిస్తారని అన్నారు. అయితే ప్రజలు తమ పన్నులను చెల్లించడంద్వారా సహకరించవలసి ఉన్నదన్నారు.

కౌన్సిలర్లు తమ వార్డుల పరిశుభ్రత ముఖ్యమని వాటిని చూడాలన్నారు. పట్టణంలో మంచి సౌకర్యాలు కలుగజేయడానికి ప్రజా సహకారం ముఖ్యమన్నారు. (స్వ. వి)

కృష్ణా టీచర్స్ గిల్డ్‌లో కలతలు

పోటీ సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు యత్నం

బందరు, డిసెంబరు 9 : కృష్ణాజిల్లా ఉపాధ్యాయులలో తీవ్రకలహం ఏర్పడటమన్న ఇక్కడి ప్రారంభమైనవి, వార్షిక సమావేశంలో బట్టబయలైంది. శాసనమండలికి టీచర్ల తరపున అభ్యర్థిని ఎన్నిక చేయడం గురించి రాత్రి జరిగిన పరస్పర సమావేశంలో 33గురికి 6గురిని బయట ఉంచి, శ్రీ కొల్లూరు కోటేశ్వరరావును అభ్యర్థిగా ఎన్నిక చేయడం జరిగింది. అయితే నేటి సాయంత్రం జరిగే జనరల్ బాడీ సమావేశం ఈ నిర్ణయాన్ని ఆమోదించాల్సి ఉంటుంది. రాత్రి బయట ఉంచిన 6గురు సభ్యులు నామినేషన్లు యిచ్చి ఆధ్వర్యంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్‌కు చెందినవారని, ఈ కారణంతో కృష్ణాజిల్లాలో గిల్డ్‌కు వ్యతిరేకంగా మరొక సంస్థ ఏర్పడడానికి ప్రయత్నం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం గిల్డ్‌లో ఏర్పడ్డ వైషమ్యాలు అప్పుడు బట్టబయలయి గిల్డ్ అధ్యక్షుడు శ్రీ పి. కోటేశ్వరరావు రాజీనామా ఫలితంగా సరిదిద్దుకోవడం జరిగింది. ఇప్పుడు కలతలు పతాక స్థాయికి ప్రారంభమైనట్లయి. (ప్ర.)

ఇంఫాల్, డిసెంబరు 8 : [illegible] శిబిరంలో విదేశీయులు ఉంటున్న జాడ [illegible] నీయంగా తెలిసింది.

డిశంబరి
శ్రీలక్ష్మీనారాయణ ప్రొడక్షన్స్ సమర్పించు
21 విడుదల
చిక్కడు దొరకడు
దర్శకత్వం: బి. విఠలాచార్య
నిర్మాతలు: పోట్లూరి వెంకటనారాయణరావు, కుదరవల్లి సీతారామస్వామి
విడుదల: ఆంధ్ర: రాయల
నిజాం: జయలక్ష్మి
నైజా: దివ్యదత్తా
మైసూర్: మాదేశ్వర

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం డిసెంబరు 10, 1967

అలంకార పింగాణీ సామగ్రి—నిర్మించినవారు శ్రీమతి ఎస్. షక్సువరోవా (అజర్బైజాన్—1966) ఫోటో శ్రీ మిస్కేవిచ్.

కనువిందొనరించే గాజు పింగాణీ అలంకరణ సామగ్రి

సోవియట్ శిల్పంలోనూ, గృహాలంకరణలోనూ, దుస్తులలోనూ తదితర అన్వయికళా రంగాలలోనూ గత పదేళ్లుగా కనబడే ప్రత్యేక లక్షణం నిరాడంబరత, సౌఖ్యం అందమూ మేళవించివుండే టట్లుచేయాలనే ప్రయత్నం. పింగాణీ పరిశ్రమలోకూడ ఒక ఆధునిక శైలి కనిపిస్తూంది. సరకులు నిరాడంబరమైనవి గానూ, ఉపయోగకరమైనవి గానూ, కొత్త

శ్రీమతి ఎల్వయా సమెత్యాయా

కొత్త రూపాలలోనూ ఒక్కొక్కప్పుడు అలంకరణలుగానూ వుండేటట్లు తయారు చేయడమే ఆశిల్పిలోని ప్రత్యేకత. అలంకరణ వస్తువులలోనూ, శిల్పాలలోనూ కళాకారులిప్పుడు గమనుకుగా వుండే పింగాణిని, ఎర్రమట్టిని, బంకమట్టిని ఉపయోగించడానికీ, మృణ్మయపాత్రలపై రంగుల చిత్రాలను చిత్రించడానికి ఎక్కువ ఇష్టపడుతున్నారు. ప్రత్యేకించి అలంకార వస్తువులలోనూ, శిల్పాలలోనూ వాటిని ఉపయోగించుతున్నారు. పింగాణిపై ప్రకృతి దృశ్యాలను చిత్రించడం, ఇండ్లలోపలి భాగాలలోనున్నపైన పింగాణి పలకలను అమర్చడం మొదలైనవి ఇప్పుడు ఎక్కువ అవుతున్నాయి.,

కూతుమ్మకంగా లెనిన్‌గ్రాడ్‌లోని ప్రభుత్వ

(IV వ పేజీ చూడుడు)

పింగాణీ పూలకుండి

"ఓర్పు ఫిట్లు"

శ్రీ జాన్ కోర్టు

సయ్యిద్ మొహమ్మదీ నవాబ్ అనే అతను ఇక్కడవగావుంటాడు. అక్కడ ఎనిమిది. సైకిలు త్రొక్కడంలో నేర్పరి. సైకిలు మీద అలాగేవుండి పోవడం అన్న పందెములలో ప్రపంచంలో తాను చాంపియన్‌ను అంటాడు. 1964లో ఇథియోపియాలో సైకిల్ పోటీలు జరిగాయి. అప్పుడు అతను ఒక ఘనకార్యం చేశాడు. 80 అడుగుల వ్యాసము గల "ట్రాక్కు" లో సైకిలును ఆపకుండా ఏడురోజులపాటు అదే పనిగ త్రొక్కుతూనే వున్నాడు. అతని ఆ అద్భుత కృత్యాన్ని 1లక్షా 50 వేల ప్రజలు విరిగిపడి సందర్శించి వున్నారు.

అతను ఇట్లా చెపుతున్నాడు: "నేను బైసికిలు మీదనే గడ్డంగీసుకుంటాను, నుంచినీళ్లు త్రాగుతాను. నీళ్లుపోసుకుంటాను, ఇట్లా సైకిలు త్రొక్కడంలో ఎన్నో కష్టాలు వున్నాయి. అయిన ఇచ్ఛాశక్తి చేత వానిని అధిగమించ గల్గుతున్నాను."

సయ్యిద్ మొహమ్మద్ నవాబ్ ఒకసారి కలకత్తాలో రోజులు తరబడి అదేపనిగా ఈదుతూ వున్న మనిషిని చూచాడు. ఆ చూచిన దాని వలన, సైకిలు మీద అదేరకమైన కార్యాన్ని ఎందుకు సాధించ కూడదు? అని అతనికి అనిపించింది. ఆ కలకత్తా ఈతగాడు ఒక చెరువులో దాదాపు 18 గంటలపాటు అటూ ఇటూ ఈదుతూనే వున్నాడు. సైకిలును గూడా అదేవిధంగా గంటల తరబడిగా త్రొక్కవచ్చును అన్న అభిప్రాయం అప్పుడు అతనికి కల్గింది.

ప్రపంచంలో ఇటువంటి క్రీడాకార్యాలను చాలామంది ఏదో ఒకటి ఆశించి చేస్తూనే వున్నారు. కొందరు డబ్బుకొరకు చేస్తారు. కొందరు పట్టి వివాదం కొరకు, ఉడుసుపోక కొరకు చేస్తారు. కొందరు తమ శక్తిసామర్థ్యాలు ఇటువంటివి అని— చూపించుడం కొరకు చేస్తారు. కొందరు ఇటువంటి పనులలో వున్న విజ్ఞాన శాస్త్ర సంబంధ రహస్యాలు ఏమో, వానిని తెలియడానికి చేస్తారు. అన్నింటికన్న ముఖ్యమైన లక్షణం ఇక్కడ వుంది. అది మరికొకడికంటే, ఏదో గొప్పవని చేశామని ప్రదర్శించ గల్గడం.

భూమి అడుగుకు వెళ్లి అక్కడ రోజుల తరబడి వుండి రావడం వుంది. ఇప్పటికి ఈ రకం సంవత్సరాల క్రిందట ఒక తొమ్మిదమంది ఇటాలియన్లు భూమి అడుక్కు వెళ్లి అక్కడ ఒక నెలరోజులు గడిపి వచ్చారు. ఈ మధ్య సంవత్సరం ఒక ఫ్రెంచి ఈతగాడు—ఎం. పిఫర్ అనే అతను భూమి అడుక్కువెళ్లి అక్కడ రెండువేలలు వుండి వచ్చాడు. 1963 లో ఆస్ట్రేలియాలో ఒక స్త్రీ ఒకగుహలో 90 రోజులు ఒంటరిగా గడిపివచ్చింది. వీరి పని ఇట్లా వున్నదానని ఈ మధ్యన లో ఒక ఇంగ్లీషు ఈతగాడు భూమి అడుగుకువెళ్లి అక్కడ 105 రోజులవుండి మొనాగాణ్లో అనిపించుకున్నాడు. ఇంతలో 1964—65 శీతాకాలం వచ్చింది. ఇంటోనీ వెన్సా అనే ఆయన ఫ్రాన్స్‌లో నీస్‌దగ్గిరి ఒక గుహలో ఒంటరిగా 126 రోజులు గడిపి వచ్చాడు. అక్కడ ఆయన వూరికే కూర్చోలేదు. 150 పుస్తకాలు చదువాడు.

ఇది అక్కడితో ఆగలేదు. 1966 లో ఒక ఇంగ్లండు అయిన బ్రిటన్‌లోవున్న ఒక గుహలోకి వెళ్లి, అక్కడ 130 రోజులు వుండి వచ్చాడు. ఆవచ్చిన తర్వాత అయిన్ను ఒక వైద్యుడు, ఒక సైకాలజిస్టు పరీక్షచేశారు. బ్రహ్మాండంగావున్నాడన్నారు. ఆతర్వాతకొన్ని వారాలు గడచిందో లేదో, భూమిలోపల240 అడుగులలోతుకువెళి అక్కడ 181 రోజులు వుండి, ఒక ఫ్రెంచి అబ్బాయి సైకిలెక్కివచ్చాడు ఆఅబ్బాయి 25 ఏళ కుర్రవాడు. పేరు జోస్‌పియర్ మైర్‌టెట్ రారెస్టారెంటు యజమాని.

3రకమైన క్రీడాకార్యాలకు పూనుకున్నవారు తమ యీ కృషి నిష్ప్రయోజకం అనుకొనలేదు. తమ కృషి— ముందు ముందు అంతరిక్ష యానం చేసే వైజ్ఞానికులకువినియోగ పడుతుందని వారివాదం, మైర్‌టెట్

(II-వ పేజీ చూడుడు)



విశాఖపట్నంలో కోరమండల్ రసాయన ఎరువుల యంత్రాగారంలోని సల్ఫ్యూరిక్ యాసిడ్, ఫాస్ఫారిక్ యాసిడ్ యంత్రాలవిభాగం.

అమ్మోనియా అద్భుత కథ

భారతదేశంలోను ఇంకా ఇతర వర్ధమాన దేశాలలోను ఎరువుల ధరలు అధికంగా ఉంటున్నాయి. ఎరువుల ఉత్పత్తి ఖర్చులో చాల హెచ్చుభాగం అమ్మోనియాకు, దానితో తయారయే ఇతర పదార్థాలకే అవుతున్నది. దాదాపు 60 శాతం దాకా వీటికే ఖర్చు అవుతుంది.

అతిఆధునిక ఉత్పత్తి పద్ధతులను అనుసరించి నట్లయితే ఫీడ్‌స్టాక్‌గా ఉపయోగించడం వల్ల ఎరువుల ఉత్పత్తి రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చిన సందర్భం విశాఖపట్టణం కోరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీలో చూడవచ్చును.

గ్రహగోళంలో బృహస్పతి గ్రహంలో అమ్మోనియా చాల ఎక్కువగా ఉన్నదని చెబుతారు. 21వ శతాబ్దంలో గ్రహాంతర యానం చేసే వ్యోమనౌకలు ఇతరశాఖ అక్కడ నుంచి ఇక్కడికి ఈ సరుకును నౌకలో చేరవేసి మానవునికి ఉపయోగపడేలా చేయవచ్చునేమో! కాని మన సైతికి నిపుణులు భూమాత ఇవ్వగలిగిన అమ్మోనియాను గురించే దృష్టి కేంద్రీకరిస్తున్నారు.

అమ్మోనియా ఉపయోగకరమైన రసాయనమన్న సంగతి శతాబ్దాలనుగా తెలిసిన విషయమే. కాని దాదాపు 100 సంవత్సరాల క్రితంవరకు భారీ పరిశ్రమలలో దీనిని స్వల్పంగా మాత్రమే ఉపయోగిస్తూవచ్చారు, విక్టోరియన్ యుగపు కాల్పనిక సాహిత్యం చదివినవారికి ఈనాటి స్త్రీలు తరచు "పరిమళ లవణా"లను ఉపయోగించేవారని జ్ఞాపకముండే ఉంటుంది. ఈ పరిమళ ద్రవ్యాలను అమ్మోనియా నుంచి, దాని మిశ్రమాల నుంచి తయారు చేసేవారు.

అమ్మోనియా ఉప్పునకి, రీడరకు త్వరగా మార్పు చెందుతుంది. కనుకనే రిఫ్రిజిరేషన్ పరిశ్రమలో ఇది "సహజ" ద్రవ్యంగా ఉపయోగపడుతుంది.

డాక్టర్ ఫ్రిట్జ్‌హేబర్ అనే జర్మన్ రసాయన శాస్త్రవేత్త 50 సంవత్సరాల క్రితం ఎన్హైడ్రేడ్ అమ్మోనియా అనే కొత్త మిశ్రమాన్ని తయారు చేయగలిగాడు. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో జర్మనీ ఈయుధ కర్మాగారాలలో నైట్రేట్ (నత్రజని) తయారు చేయటానికి ముడి సరుకుగా ఇది చాల గొప్పగా ఉపయోగపడింది.

మరి ఈనాడో! అమ్మోనియా యుద్ధరంగం నుంచి వ్యవసాయరంగానికి చేరి ఈ నాటి చెట్లను ఆవరించి ఉంటుంది. అలానే ఉంటాయి. వీటిలోని నత్రజని తక్కిన మొక్కలకు ఉపయోగపడుతుంది.

పశువుల పేడ మొదలైనఆంగిక(ఆర్గనిక్) పదార్థాలలో కూడ ఈ ముఖ్యద్రవ్యం లభిస్తుంది. అయితే మొక్కలకు ఆహారంగా వీటి ప్రాముఖ్యం తగ్గిపోతున్నది. మొదట్లో బిలియన్ డైట్రేట్లు కాల్షియం సైనమైడ్ వంటి కృత్రిమ మిశ్రమాలు నుంచి తీసిన నత్రజనిని ఎరువుల పరిశ్రమలో ఉపయోగించేవారు.

ద్రవపు ఎరువు

డాక్టర్ హేబర్ కనిపెట్టిన కొత్త పద్ధతి ఆధునిక నత్రజని పరిశ్రమకు నాంది. అమ్మోనియా, దాని నుంచి తయారయే ఇతర పదార్థాలు తయారు చేయటానికి ఆయన కనిపెట్టిన ప్రాతిపదిక పద్ధతులు ఇప్పటికి మారలేదు.

చాల దేశాలలో, అమెరికాలో సైతం ఎన్హైడ్రేడ్ అమ్మోనియాను (ద్రవరూపంలో) మొక్కలకు ఎరువుగా వేస్తారు. అమెరికాలో ఉపయోగించే నత్రజని ఎరువులలో దాదాపు మూడోవంతు ఈ ఎన్హైడ్రేడ్ అమ్మోనియా రూపంలో దీని నిష్పత్తి పెరుగుతున్నది. సైర్లకు ఈ ద్రవ నత్రజని ఎరువు ఇతర నత్రజని ఎరువుల వలెనే శ్రేష్ఠంగా ఉపయోగపడుతున్నది.

అయితే ఈ పద్ధతిలో అమ్మోనియాను "ద్రవ రూపంలో" ఉంచటానికి చాల పీడన శక్తి కావాలి. ఈ పద్ధతి క్లిష్టమైనదే. ఇందుకు ఖరీదైన పరికరాలు కావాలి.

కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరీకి నేడు ప్రారంభోత్సవం చేసిన శ్రీ గ్రంథి రామమూర్తి సెట్టి తన చేనిలో ఏపుగా పెరిగిన మొక్కజొన్న సంటను చూచి ఆనందిస్తున్నారు.

పొడిఎరువుల తయారీకి

విశాఖపట్టణంలో ఉన్న కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరీలోను, ఇంకా ప్రపంచమంతట సాంకేతిక నిపుణులు పాడి ఎరువులనే వాడటానికి అనుకూలంగా ఉన్నారు. మన దేశం వంటి దేశాలలో సామాన్య రైతులు ద్రవపు ఎరువులను ఉపయోగించటం నేర్చుకొనటానికి మరి కొంతకాలం పడుతుంది.

దేశంలో కల్లా అతి ఆధునికమైన కోరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీలో తయారు

(II వ పేజీ చూడుడు)

లిండన్ బి. జాన్సన్ పరిపాలనలో

అమెరికా "గ్రేటుసొసైటీ" బడేపంతులు లిండన్ బి. జాన్సన్ అమెరికా తొలి ప్రెసిడెంటుగా నాల్గు సంవత్సరాలు పూర్తిచేసి అయిదో సంవత్సరం నవంబరులో ప్రారంభించారు.

తన ఈ నాల్గు సంవత్సరాల పాలన కాలంలో జరిగిన పనులను వెనుకకి తిరిగి చూచుకుని అమెరికా విద్యారంగంలో జరిగిన అభివృద్ధి బహుశా తన పరిపాలనలో సాధించిన విజయాలన్నిటికీ గొప్పదని శ్రీ జాన్సన్ భావిస్తున్నారు.

"భావి చరిత్రకారులు ఈ కాలానికి ఏ పేరు పెట్టినప్పటికీ దీనిని విద్యాయుగం అని అంటారని నేనన్నారు" అని ఇటీవల ఆయన ఒక ప్రసంగంలో అన్నారు.

శ్రీ జాన్సన్ తన లక్ష్యాన్ని ఇట్లా వివరించారు:

"ప్రతి యువకీ యువకుడు కోరుకున్నంత చదువుకోను, పట్టుదల ఒలంపట్టేందుకొని అవకాశం వారికి కల్పించాలి."

ఆయన నాయకత్వంక్రింద, కాంగ్రెసు (పార్లమెంటు) ఆమోదించిన శాసనాలవరంగా దేశంలో బాలకుల చదువులకు కొత్తగా చాల మొత్తం నిధులను కేటాయించటం జరిగింది.

ఇందుకు ఒక్క ఉదాహరణ తెలిపితే... గత మూడు ఆర్థికసంవత్సరాలలో ఫెడరల్ ప్రభుత్వం విద్య, ప్రజారోగ్యానికి సంబంధించిన పథకాలకు కేటాయించే నిధులను దాదాపు మూడురెట్లు పెంచింది. 1964 లో ఇందుకు కేటాయించిన ధనం 470 కోట్ల డాలర్లు. అదే 1967 లో 1230 కోట్ల డాలర్లకు ఇందుకు కేటాయించారు. ఇదేకాలంలో అమెరికా కాంగ్రెసు (పార్లమెంటు) అమెరికా గత చరిత్ర అంతటిలోనూ చేసిన శాసనాల సంఖ్యకంటే ఎక్కువ శాసనాలను, ఎక్కువ నిధులను విద్యా, ప్రజారోగ్యరంగాలకు (ఈ మూడేళ్లకాలంలో) ఆమోదించటం జరిగింది.

ఇటీవల ప్రెసిడెంట్ జాన్సన్ ఈ విషయం ప్రస్తావించారు.

ముఖ్యంగా ఉన్నత విద్యాభ్యాసపరశాలలు బాగా హెచ్చింపబడినందుకు ప్రెసిడెంటు జాన్సన్ చాల గర్వపడుతుంటారు. అమెరికాలో యునివర్సిటీ యువకులలో సూరిటంట 43 వంతి కళాశాల చదువులకు వెళ్లుతున్నారు. ఈ విషయం కూడా ఇటీవల ప్రేక్షకుల సమక్షంలో ప్రెసిడెంటు జాన్సన్ చెప్పారు.

"చరిత్రలో మొట్టమొదటిసారిగా, ఈ దేశంలోనే మొదటిసారి, కళాశాల చదువు

శ్రీ డి. పోల్ కాఫ్

కావలసినన్ని విద్యార్థికి లేదనుకుండా ఆ అవకాశం కలిగించే విధానం కూడా అమెరికాలో ఉన్నది. నేనేమి అమెరికాలో కళాశాలలో చదువుకుంటున్నవారిలో సగానికి పైగా కళాశాల చదువులంటే ఏమిటో తెలియని కుటుంబాలవారే" అని శ్రీ జాన్సన్ ఇటీవల చెప్పారు.

గడచిన రెండు సంవత్సరాలలో కళాశాలకు, విశ్వవిద్యాలయాలకు ఫెడరల్ ప్రభుత్వ సహాయం రెట్టింపు అయింది. అంటే 200 కోట్ల డాలర్లుగా ఇప్పుడది 400 కోట్ల డాలర్లదాకా పెంచారు. 1965 లో కళాశాల విద్యార్థులకు సహాయపడే ఫెడరల్ కార్యక్రమానికి 14.7 కోట్ల డాలర్లు ఉండగా ఈ సంవత్సరం 150 కోట్ల డాలర్లదాకా పెంచారు.

గత 10 సంవత్సరకాలంలో ఉన్నత విద్యాయంలో ఫెడరల్ ప్రభుత్వం భరిస్తున్న వాటా 15 శాతంనుంచి 24 శాతం దాకా పెరిగిందని శ్రీ జాన్సన్ ఇటీవల తెలిపారు.

"విద్యారంగంలో సాధించిన విజయాలు నాకు ప్రత్యేకించి గర్వకారణంగా ఎంచుకొంటున్నాను" అన్నారాయన.

తన పరిపాలనకాలంలో సాధించిన మరికొన్ని విషయాలను గురించి కూడా ప్రెసిడెంటు జాన్సన్ ఇటీవల విశేషాలు గోష్ఠిలో చెప్పారు. ప్రజారోగ్యం, కస్టమ్స్‌పన్, పూర్తి పనుల అవకాశాల కల్పన గురించి ఆయన చెప్పారు. పత్రికావార్తాగోష్ఠిలో ప్రగతికి— మైత్రి కార్యక్రమంద్వారా సాధించిన సుస్థిరత్వం గురించి ఆయన పేర్కొన్నారు. ఆఫ్రికాదేశాలలో జరిగిన అభివృద్ధిని గురించి వాణిజ్యసంకాలకు సంబంధించిన కెనడీరవుండ్ సమావేశాలను గురించి సోవియట్‌యూనియన్‌తో కుదుర్చుకొన్న అతిముఖ్య ఒప్పందాలు గురించి ఆయన పేర్కొన్నారు.

"అంతే, ఇవన్నీ జరిగిన విషయాలు జరుగవలసినవి చాల మిగిలున్నాయి. నిరక్షరాస్యత, అజ్ఞానం, వ్యాధులు, దారిద్ర్యం, యుద్ధం అనే మానవుని అసలు శత్రువులు ప్రపంచంలో ప్రబలంగా ఉన్నంతవరకు ప్రభుత్వం చేయవలసింది చాల ఉంటుంది."

విలుర్నాడ్‌యుద్ధం ప్రెసిడెంటుకీ, అమెరికాకూడ అన్నిటికీమించిన భారం. అయితే కమ్యూనిస్టు దురాక్రమణను అణచివేయడం రాజకీయ లేదా కృతనిశ్చయం, వాగ్దానం చేయలేదేమ. శ్రీ జాన్సన్, అమెరికా శాంతి కోరుకున్నమాట నిజం. ఎప్పుడైనా శాంతి సమావేశాలను జరుపటానికి అమెరికా ప్రెసిడెంటు తాను సిద్ధంగా ఉన్నానంటున్నారు. కాని, శాంతియుత పరిష్కారానికి దారితీసేలా సమావేశాలను గురించి ప్రెసిడెంటు జాన్సన్ చేసిన ప్రతిపాదన అన్నిటికీ ఉత్తర వియత్నామ్ త్రోసిరాజన్నది.

ప్రెసిడెంటు జాన్సన్ శాంతి సంభాషణలు జరపాలని దాదాపు ప్రతివారం ప్రతిపాదిస్తూనే ఉన్నారు. ఒక తటస్థదేశపు నౌకమీద తటస్థ సముద్రంమీద శాంతి సంభాషణలుజరుపదగునని శ్రీ జాన్సన్ నవంబరులో సూచించారు. అదివరకు అన్ని ప్రతిపాదనలవలెనే దీనిని కూడా హనాయ్ తన మామూలు దొరణిలో నిరాకరించింది.

"ఈనాడు ప్రపంచంలో శాంతికోసం ప్రయత్నించి, సాధించటానికి కొంతవ్యవధి పడుతుంది. దీనినుంచి విముక్తి సాధించాలో అందరూ గుర్తించాలి. అకటనుంచి, దారిద్ర్యంనుంచి, దురాక్రమణభయంనుంచి మనం క్రిని సాధించాలి" అని శ్రీ జాన్సన్ ఇటీవల జపాన్ ప్రధానితో వాషింగ్టన్‌లో మాట్లాడుతూ అన్నారు.

భవిష్యత్తులోకి ఆశాభావంతో చూడాలి అన్నది ఆయన ధోరణి. ప్రతిరోజు ఆయన మాటల్లో వ్యక్తమయ్యేది ధోరణే.

"ఆసియాలో నేనాడు మనకు ఎదురవు

(II వ పేజీ చూడుడు)

దేశోద్ధారకుని దివ్య సూక్తులు

ఆత్మోన్నతిలబ్ధికి ప్రతికూలమైన బాహ్య ప్రపంచాధిపత్యము నిరర్థకమని ఏసుక్రీస్తు చేసిన తత్త్వోపదేశము క్రైస్తవ సామ్రాజ్యముల దృష్టిపథము నుండి యంతర్ధాన మయినది.

* * *

కర్మక్షేత్రమునందు హింసాహింసల ధర్మ రహస్యమును నిర్ణయించుట గహనము. ధర్మవ్యాధోపాఖ్యాన మీ ధర్మసూక్ష్మమును విశదము చేయుచున్నది.

* * *

విశుద్ధ సంకల్పము హింసారూపమున పరిణమించినను ధర్మచ్యుతి గలుగజాలదు. అపవిత్ర సంకల్ప మహింసా రూపమున నంతము నొందినను ధర్మహాని కలుగుచున్నది.

* * *

మానవుల కన్నము తో ముక్తి కలుగదు. అక్షరాభ్యాసముతో వివేకము గలుగదు. భోగములతో సంతృప్తి కలుగదు.

* * *

తోసికొను శెలియకయును మానవులు అసహాయోయిత మును నిరంతరము ప్రయోగించుచున్నారు మానవులు దుష్టవాసనల విడనాడవ్వడి అసహాయోద్యమము నవలంబించుచున్నారు.

* * *

సకల పదార్థములును మతత్త్వాను సంధానమునకు నిదర్శనములు.

(దుర్మతి సంవత్సరాది సంచిక ప్రస్తావన 1921)

అమ్మోనియా కథ

(I వ పేజీ తరువాయి)

రయ్యే అమ్మోనియాను యూరియా తయారు చేయటానికి ఉపయోగిస్తారు. యూరియాను ఉపయోగించటం తేలిక. ఈ దేశంలో రైతులకు యూరియా సులభ విధమైనది. ఇక్కడ తయారయ్యే అమ్మోనియాలో కొంతభాగం "గ్రోమోర్" అమ్మోనియం ఫాస్ఫేట్—అంటే 28—28—0 యూరియా మిశ్రమ ఎరువు తయారు చేయటానికి కూడా ఉపయోగపడుతుంది. మనదేశంలో తయారయ్యే ఎరువులలో ఈ 28—28—0 ఎరువులకు చాలా చక్కనైనది.

కోరమండల్ ఫ్యాక్టరీలో అమ్మోనియా యూనిట్‌లో పని ప్రారంభమైంది. విశాఖపట్టణం నూనెశుద్ధి కర్మాగారంలో లభించే నాఫ్తాను ఎరువు చేత శుద్ధిచేసి ఇక్కడ ఉపయోగిస్తారు. ఇది రోజుకు 325 మెట్రిక్ టన్నుల సరుకు తయారు చేయగలదు. ఈ నాఫ్తాలో నుంచి దగుబడయ్యే ఉదజనిని నాలిలో ఉండే ఎత్రజనితో అతిపీడన శక్తి క్రింద మంచి కెటాలిస్ట్ సహాయంతో మిశ్రమం చేసి దానినుంచి అమ్మోనియా తయారు చేస్తారు.

తతతత మెరిసే కోరమండల్ ఫ్యాక్టరీ కాపురాల, గొట్టాల మధ్య నిలుచుని, మనం రైతులు ఉపయోగించే యూరియా తదితర మిశ్రమ ఎరువుల తయారు చేసే అధునిక ఉత్పత్తి పద్ధతులను చూస్తుంటే అద్భుతంగా ఉంటుంది. కోరమండల్ సంస్థ కృషి ఫలితంగా కొత్త అమ్మోనియావిస్ఫోటనం రైతులకు ఉపయోగానికి వస్తున్నది.

ఈ కోరమండల్ ఎరువుల కర్మాగారాన్ని ఇంటర్నేషనల్ మినరల్స్ అండ్ కెమికల్ కార్పొరేషన్ (స్కాకి, అలివాన్), ఏఎన్ కెమికల్ కంపెనీ (కాన్‌ఫెడ్రిస్కో, కాలిఫోర్నియా) అనే రెండు పెద్ద అమెరికన్ ఎరువుల ఉత్పత్తి సంస్థలు భాగస్వామ్యులుగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఫ్యాక్టరీ ఏటా 2,60,000 టన్నుల అమోనియమ్ సల్ఫేటు, 16,500 టన్నుల యూరియా ఉత్పత్తి చేస్తుంది.

భారత వ్యవసాయ రంగానికి అమెరికా కొన్నప్పు సహాయం లక్ష్యం ఈ దేశం వ్యవసాయోత్పత్తులలో స్వయం సమృద్ధి సాధించటం. అమెరికా సహాయం అనేక రంగాలకు అందుతున్నది. వాటిలో ఒకటి వ్యవసాయ విశ్వవిద్యాలయాల స్థాపన, రెండవది సాంకేతిక శిక్షణ, మరొకటి మేలురకం కొత్త విత్తనాలు తయారు చేయటం, నత్రజని ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణం.

దేశంలో ఆహారోత్పత్తులను అభివృద్ధి పరచటానికి అమెరికా అందచేస్తున్నసహాయంలో భాగమే కోరమండల్ ఫ్యాక్టరీకి ఇచ్చిన సహాయం. ఇదంతా బొంబాయి దగ్గర నిర్మాణమైన ట్రాంబే ఎరువుల ఫ్యాక్టరీకి అయిన 31 కోట్ల 40 లక్షల రూపాయల మొత్తం అప్పు అమెరికాయే భరించింది. ట్రాంబే ఫ్యాక్టరీ పాలుకు 99,000 టన్నుల యూరియా, 3,30,000 టన్నుల నైట్రో ఫాస్ఫేట ఉత్పత్తి చేస్తుంది.

కోరమండల్ ఫ్యాక్టరీ విశాఖపట్టం రేవుకు రెండున్నర మైళ్ల దూరంలో 500 ఎకరాల స్థలంలో నిర్మాణమైంది. రాయిబారాలకు గాని, ప్లాస్టరింగుకి గాని, నిర్మాణానికిగాని మొత్తం ఎనిమిదేళ్లు పట్టింది. దీని డిజైను, మరి చేయించటం వంటి విషయాలలో ఎంతో ఆలోచించి నిర్మించటం జరిగింది. భారత దేశం పరిస్థితులు, భారతీయ లభించే ముడి పదార్థాలు దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలో కల్లా అత్యాధునిక పద్ధతులలో ఈ ఫ్యాక్టరీ నిర్మించారు.

ఈ ఫ్యాక్టరీలో అయిదు యూనిట్లు ఉంటాయి. అమోనియా, యూరియా, ఫాస్ఫారిక్‌యాసిడ్, సల్ఫారిక్ యాసిడ్, మిశ్రమ ఎరువులు తయారుచేసే యూనిట్లు ఇవి.

ఈ ఫ్యాక్టరీలో అమోనియా ఉత్పత్తి యంత్రంలో రోజుకు 325 టన్నుల చొప్పున ఆవిరి నాఫ్తానుంచి తయారవుతుంది. ఈ ఫ్యాక్టరీకి దగ్గరలో ఉన్న కాల్టెక్స్ నూనె శుద్ధి కర్మాగారంనుంచి నాఫ్తా సరఫరా అవుతుంది.

ఈ ఫ్యాక్టరీలోని అతి ముఖ్యమైన విభాగం యూరియా యూనిట్. ఇందులో రోజుకు 400 టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుంది. భారతదేశంలోకల్లా అత్యాధునికమైన ఈ ఫ్యాక్టరీలో 225 టన్నుల బరువుగల పెద్ద రియాక్టరు ఒకట ఉన్నది. దీన్ని ప్రత్యేకంగా జిర్కోనియమ్‌తో డిజైను చేశారు. ఇది యంత్రాలకు తుప్పు పట్టకుండా చేస్తుంది. కోరమండల్ యూరియా యంత్రంలో అమోనియా, కార్బన్ డయాక్సైడ్ కలిపి అత్యాధునికమైన హై ప్రెషర్ విధానాన్ని రూపొందించారు. ఈ పద్ధతిని ఈ దేశంలో వీళ్లు చేయటం ఇదే మొదటసారి. అమెరికాలో యూరియా ఉత్పత్తి యంత్రాలలో రెండింటిలో మాత్రమే ఈ పద్ధతి ఉన్నది.

